నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com

ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ మంగళవారం 11-7-2023 RNI No.52865/93·Postal No.HQ/SD/258/2021-2023 సంపుటి :29 సంచిక: 261 పేజీలు:6 వెల: రూ.1/-

వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న 4000 మంది కాంట్రాక్ట్ పర్మినెంట్ చేయాలి

హైదరాబాద్ జూలై 10 (ఎక్స్ ప్రెస్ న్యూస్);:వైద్య - ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న 4000 మంది కాంట్రాక్ట్ ఏఎన్ఎం లను వెంటనే ఎలాంటి జాప్యం లేకుండా పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ పెద్ద ఎత్తున ధర్నా జరిపారు. ఏఎన్ఎం ల యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన ధర్నాకు 33 జిల్లాల నుంచి పెద్ద యెత్తున 4వేల మంది నర్సులు కదిలి వచ్చారు. ముఖ్యఅతిథిగా రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య ప్రసంగించారు. ఈ ధర్నాలో సిపిఐ సెక్రెటరీ సాంబ శివ రావు, గౌరవ అధ్యక్షులు తోట రామాంజనేయులు, గుజ్జ కృష్ణ, నీల వెంకటేష్, మమత, వనజ, తదితరులు ప్రసంగించారు. 1)రాష్ట్రంలో పనిచేస్తున్న అందరు 2వ ఏఎన్ఎం. లను జీవో నెం: 16లో చేర్చి పర్మినెంట్ (రెగ్యులరైజ్) చేయాలి. రాష్ట్రంలో పనిచేస్తున్న 2వ ఏఎన్ఎం అందరికి సత్వరమే సమాన పనికి సమాన వేతనమును అమలు చేయాలి లేదా బేసిక్ పే అమలు చేయాలి. 2వ ఏఎన్ఎం లకు యూనిఫారమ్ అలవెన్సు ఇవ్వాలి.. మేమ పూర్తిగా గ్రామీణ, వెనుకబడిన, గిరిజన ప్రాంతాలలో పనిచేస్తున్నందున దీర్ఘకాలిక రోగులు మరియు సంక్రమిత వ్యాధులు గల రోగులకు నేరుగా సేవలందిస్తున్నందున రూ? 5000/-లు రిస్క్ అలవెన్స్ కేటాయించాలి. 5) కంటి వెలుగు ప్రొగ్రామ్లో 2వ ఏఎన్ఎం లకు ఎ.ం. ఉ ఆ.ం. లు ఇవ్వాలి. కోవిడ్ వ్యాక్సినేషనన్ను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసియున్నాము. కావున ప్రతిదోసు టీకా వేసినందుకు రూ?15/- ఇన్సెంటివ్ రూపంలో చెల్లించగలరు. కమిషనర్ మరియు కుటుంబ ఆరోగ్య సంక్షేమం వారి సర్క్యులర్ను అనుసరించి 2వ ఏఎన్ఎం లకు 35 రోజులు ఐచ్ఛిక సెలవులు ఇవ్వగలరు. దానితో పాటు 180 రోజుల వేతనముతో కూడిన ప్రసూతి సెలవులు ఇవ్వగలరు. ఉపకేంద్రము పరిధిలో 2వ ఏఎన్ఎం ఏఎన్ఎం లు నిర్వహించే గ్రామాల సానిటేషన్ నిధులను 2వ ఏఎన్ఎం ల ఖాతాలోనే జమచేయాలి. రొటీన్ వ్యాక్సినేషన్ రవాణాకు సంబంధించిన ఏర్పాట్లు చేయాలి. ప్రస్తుతం 2వ ఏఎన్ఎం ల వేతనములో చాలా వరకు ఈ రవాణా ఖర్చులకు వెచ్చించవల్సివస్తుంది. సుమారు నెలకు రూ? 5000/-లు ఖర్చు చేస్తున్నాము. వ్యాక్సినేషన్ల రవాణాకు ఏర్పాట్లు చేయలేని పక్షంలో రూ? 5000/-లను రవాణా భత్యం క్రింద అందించగలరు. ప్రతి 2వ ఏఎన్ఎం కు 36 రిజిష్టర్లు ఆన్లైన్ ఉ ఆఫ్లైన్ దీనికి సుమారు రూ?2500/- ఖర్చు అవుతుంది. రాడీన్ ఇమ్యునైజేషన్కు సంబంధించిన అలవెన్సెస్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పర్యవేక్షకుల సంఖ్య అధికమై ఒక్కొక్కరు ఒక్కొక్క పనిచెప్పి అన్ని పనులు ఒకేసారి చేయవల్సిందిగా మాపై ఒత్తిడి చేస్తున్నారు. దీనివలన తీవ్రమైన ఒత్తిడిని ఎదుర్కొంటున్న మాలో కొందరు బి.పి., షుగర్ వంటి వ్యాధుల బారినపడుతున్నారు. ఒక 2వ ఏఎన్ఎం కు ఒకే పర్యవేక్షకుడు మాత్రమే ఆదేశాలు ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలి. 2వ ఏఎన్ఎం ల నియామకాలు జరిగినప్పటి నుండి ఇప్పటి వరకు మాకు బదిలీలు జరుగలేదు. బదిలీలకు అర్జీలు పెట్టుకున్నా కనీసం పట్టించుకోవడం లేదు. కావున మాకు బదిలీలకు అవకాశం కల్పించాలి.

బీజేపీ ఇచ్చింది లేదు.. కాంగ్రెస్ చేసింది లేదు..మంత్రి హరీశ్‌రావు ధ్వజం

సంగారెడ్డి జూలై 10 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: తెలంగాణకు భారతీయ జనతా పార్టీ ఇచ్చింది లేదు.. కాంగ్రెస్ పార్టీ చేసింది లేదు అని రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు ధ్వజమెత్తారు. పటాన్‌చెరులో ఆర్ అండ్ బీ గెస్ట్ హౌజ్, ప్రీడం పార్కులను మంత్రి హరీశ్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సభలో హరీశ్‌రావు పాల్గొని ప్రసంగించారు.కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో రైతు బంధు, రైతు బీమా, కళ్యాణ లక్ష్మి, కేసీఆర్ కిట్స్ వంటి పథకాలు ఉన్నాయా..? అని హరీశ్‌రావు ప్రశ్నించారు. రిజెక్టెడ్ లీడర్లు, స్క్రాప్ లీడర్లు జాయిన్ అయితే పోయేది లేదు. బీజేపీ, కాంగ్రెస్ ఎన్ని ట్రిక్కులు చేసినా, హ్యాట్రిక్ కొట్టేది బీఆర్ఎస్ మాత్రమేనని తేల్చిచెప్పారు. ప్రతిపక్షాలు అధ్యక్షులను మార్చినా, ఔట్ డేటెడ్ లీడర్లకు పట్టం కట్టినా బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం తథ్యమన్నారు.కేంద్ర ప్రభుత్వం అడిగింది ఇవ్వకుండా, అసలు ఇవ్వాల్సిన నిధులు ఇవ్వకుండా మోసం చేసింది అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు.దక్షిణ భారత దేశం అభివృద్ధిలో బీజేపీకి చిన్నచూపు ఎందుకు అని అడిగారు. బీజేపీ దక్షిణాది రాష్ట్రాలకు ఏమైనా ఇచ్చిందా అంటే అది కేవలం శుష్కప్రియాలు, శూన్య హస్తాలు మాత్రమే అని విమర్శించారు.



నేటి కందం- నేటికి అందం



(జూలై 11 ప్రపంచ జనాభా దినోత్సవం..భారత దేశంలో అత్యధిక యువశక్తి ఉన్నట్లు సర్వేలో తేలింది. దీనినే డెమోగ్రాఫిక్ డివిడెండ్ అంటారు..

దేశ ప్రజలను విభజించేందుకు కేంద్రం కుయుక్తులు..

-యూనిఫామ్ సివిల్ కోడ్‌పై సీఎం కేసీఆర్ కీలక నిర్ణయం

హైదరాబాద్, జులై 10:దేశాభివృద్ధిని విస్మరించి ఇప్పటికే పలు రకాలుగా దేశ ప్రజల నడుమ చిచ్చు పెడుతున్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం.. ఉమ్మడి పౌర స్మృతి (యూనిఫామ్ సివిల్ కోడ్) పేరుతో మరోమారు దేశ ప్రజలను విభజించేందుకు కుయుక్తులు పన్నుతున్నదని బీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ధ్వజమెత్తారు. విభిన్నప్రాంతాలు, జాతులు, మతాలు, ఆచార వ్యవహారాలు, సంస్కృతులు కలిగి.. భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటుతూ ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిన భారత ప్రజల ఐక్యతను చీల్చేందుకు కేంద్ర ప్రభుత్వ తీసుకునే నిర్ణయాలను తాము నిర్ద్వంద్వంగా తిరస్కరిస్తామని, అందులో భాగంగానే ఉమ్మడి పౌర స్మృతి (యూసీసీ) బిల్లును వ్యతిరేకిస్తున్నామని స్పష్టం చేశారు.

యూసీసీ బిల్లుతో దేశంలో ప్రత్యేక సంస్కృతి కలిగిన గిరిజనులు, పలు మతాలు, జాతులు, ప్రాంతాలతో పాటుగా హిందూ మతాన్ని ఆచరిం చే ప్రజలు అయోమయానికి లోనవుతున్నారని సీఎం కేసీఆర్ అన్నారు. దేశ ప్రజల అస్తిత్వానికి వారి తర తరాల సాంప్రదాయ సాంస్కృతిక ఆచార వ్యవహారాలకు గొడ్డలిపెట్టుగా మారిన.. బీజేపీ కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలనుకుంటున్న యూసీసీ బిల్లును వ్యతిరేకించాలని, తద్వారా దేశ ఐక్యతకు పాటు పడాలని కోరుతూ.. సోమవారం ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు అధ్యక్షుడు ఖాలీద్ సయీఫుల్లా రెహ్మాని అధ్వర్యంలో బోర్డు కార్యవర్గం ప్రగతి భవన్‌లో సీఎం కేసీఆర్‌తో సమావేశమైంది. సమావేశం లో ఎంఐఎం అధ్యక్షుడు, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, ఎమ్మెల్యే అక్బరుద్దీన్, మంత్రులు మహమూద్ అలీ, కేటీఆర్, బోర్డు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ మాట్లాడుతూ.. 'కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలనుకుంటున్న యూసీసీ నిర్ణయం దురుద్దేశంతో కూడుకున్నదని స్పష్టమౌతున్నది. దేశంలో ఎన్నో పరిష్కరించాల్సిన సమస్యలున్నా పట్టించుకోకుండా గత తొమ్మిదేండ్లుగా దేశ ప్రజల అభివృద్ధిని ప్రజా సంక్షేమాన్ని విస్మరించింది బీజేపీ ప్రభుత్వం. దేశంలో పనులేమీ లేనట్టు.. ప్రజలను రెచ్చగొట్టి అనవసరమైన గొడవలు పెట్టి రాజకీయ పబ్బం గడుపుకునేందుకే యూసీసీ అంటూ మరోసారి విభజన రాజకీయాలకు పాల్పడుతున్నది.

అందుకే బీజేపీ తీసుకోవాలనుకుంటున్న యూసీసీ బిల్లును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం' కేసీఆర్ పునరుద్ఘాటించారు. ఇందుకు సంబంధించిన బిల్లును రాబోయే పార్లమెంట్ సమావేశాల్లో వ్యతిరేకిస్తుందని సీఎం స్పష్టం చేశారు. అంతే కాకుండా భావ సారూప్యత కలిగిన పార్టీలను కలుపుకుపోతూ బిల్లుపై పోరాడుతామని చెప్పారు. ఇందుకు సంబంధించి పార్లమెంటు ఉభయ సభల్లో చేపట్టే కార్యాచరణకు రంగం సిద్ధం చేసుకోవాలని పార్లమెంటరీ పార్టీ నేతలు కే కేశవరావు, నామా నాగేశ్వర్ రావులకు సీఎం కేసీఆర్ దిశానిర్దేశం చేశారు.

కాగా, మతాలకు ప్రాంతాలకు అతీతంగా, దేశ ప్రజల సంస్కృతీ సాంప్రదాయాలను కాపాడాలని, దేశంలోని గంగ జమునా తహజీబ్‌ను రక్షించేందుకు ముందుకు రావాలని, తమ అభ్యర్థనను అర్థం చేసుకుని, తక్షణమే స్పందిస్తూ.. ఉమ్మడి పౌర స్మృతి నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకించినందుకు దేశ ప్రజలందరి తరఫున, బీఆర్ఎస్ జాతీయ అధ్యక్షుడు సీఎం కేసీఆర్‌కు ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు కార్యవర్గం ధన్యవాదాలు తెలిపింది.

అనేక దేశాల్లో బోనాలు ఉత్సవాలు జరుపుకోవడం గర్వకారణం.. మంత్రి తలసాని

హైదరాబాద్, జులై 10:తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచే బోనాల ఉత్సవాలను నేడు అనేక దేశాలలో నిర్వహిస్తున్నారని, ఇది మనకెంతో గర్వకారణమని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. సోమవారం చాంద్రాయణ గుట్ట నియోజకవర్గ పరిధిలోని గౌలిపురాలో గల భరతమాత దేవాలయం వద్ద, గుడిమల్కాపూర్ లోని జాంసింగ్ దేవాలయం వద్ద బోనాల సందర్భంగా 358 దేవాలయాలకు మంజూరైన 2.13 కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ ఆర్థిక సహాయం చెక్కులను ఆయా దేవాలయాల కమిటీ సభ్యులకు మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ? బోనాల ఉత్సవాలను ప్రజలు గొప్పగా, సంతోషంగా జరుపుకోవాలనేది ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆలోచన అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వం బోనాల ఉత్సవాలను రాష్ట్ర పండుగగా ప్రకటించి అధికారికంగా నిర్వహిస్తూ వస్తుందని తెలిపారు.

అంతేకాకుండా ఉత్సవాల నిర్వహణ కోసం దేవాదాయ శాఖ పరిధిలోని ఆలయాలకు మాత్రమే కాకుండా దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రైవేట్ దేవాలయాలకు కూడా ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు చెప్పారు. ఇందుకోసం ఈ సంవత్సరం 15 కోట్ల రూపాయలను ప్రభుత్వం విడుదల చేయగా, బోనాల ఉత్సవాలకు ముందే ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు చెప్పారు. గత నెల 22వ తేదీన గోల్కొండలో బోనాల ఉత్సవాలు ప్రారంభం కాగా, ఈనెల 9వ తేదీన సికింద్రాబాద్ బోనాలు జరిగాయని తెలిపారు. 16వ తేదీన హైదరాబాద్ బోనాలను నిర్వహిస్తున్న నేపథ్యంలో ఈ రోజు బోనాల చెక్కులను అందజేస్తున్నట్లు వివరించారు.

బోనాల సందర్భంగా వచ్చే లక్షలాది మంది భక్తులు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా వివిధ శాఖల ఆధ్వర్యంలో ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని చెప్పారు. బోనాల ఉత్సవాల విశిష్టతను తెలంగాణ ప్రభుత్వం మరింత పెంచిందన్నారు. ప్రశాంత వాతావరణంలో బోనాలను ఘనంగా జరుపుకోవాలని మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ రామకృష్ణ, అసిస్టెంట్ కమిషనర్ బాలాజీ, ఉమ్మడి దేవాలయాల కమిటీ అధ్యక్షుడు భాస్కర్ రాజ్, మాజీ అధ్యక్షులు గాజుల అంజయ్య, రాకేశ్ తివారి, కైలాష్, ఆనందరావు, మధు యాదవ్, మధు గౌడ్, తదితరులు పాల్గొన్నారు. గుడిమల్కాపూర్ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ లు బంగారు ప్రకాష్, మిత్రక్రిష్ణ, లక్ష్మినారాయణ, జీవన్ సింగ్, శేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

హిమాచల్ ప్రదేశ్‌లో వరద విధ్వంసం

-వర్షాలు వల్ల ఇప్పటివరకు 28 మంది మృతి

-భారీ వర్షాల కారణంగా వరదల్లో కొట్టుకుపోయిన అనేక కార్లు

-24 గంటలు భారీ వర్షాలు..ప్రజలంతా ఇళ్లలోనే ఉండాలి

ఈటానగర్ జూలై 10 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: ఎడతెరిపి లేని వర్షాలు హిమాచల్ ప్రదేశ్‌లో విధ్వంసం సృష్టించాయి. ప్రధాన నదులన్నీ ఉప్పొంగడంతో వరద బీభత్సం సృష్టిస్తోంది. కొండచరియలు విరిగిపడి ఇళ్లు ధ్వంసమై ఐదుగురు మృతి చెందారు. వరద బీభత్సం, కొండచరియలు విరిగిపడటం వల్ల సంభవించిన విధ్వంసం సృష్టించాయి. కులు జిల్లాలోని కసోల్ ప్రాంతంలో భారీ వర్షాల కారణంగా సంభవించిన వరదల్లో అనేక కార్లు కొట్టుకుపోయాయి.భారీ వర్షాలతో హిమాచల్ ప్రదేశ్ అతలాకుతలం అవుతోంది. భారీ వర్షాల కారణంగా వరద ముంచెత్తెడంతో ఇప్పటికే భారీ నష్టం వాటిల్లింది. రానున్న 24 గంటలపాటు కూడా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండడంతో హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వం అప్రమత్తమైంది. స్వయంగా ఆ రాష్ట్ర సీఎం సుఖ్వీందర్ సింగ్ సుఖు మాట్లాడుతూ రానున్న 24 గంటలు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలంతా ఇళ్లలోనే ఉండాలని కోరారు. భారీ వర్షాలు కురుస్తుండడంతో అత్యవసరమైతే తప్ప ప్రజలెవరూ ఇళ్ల నుంచి బయటికి రావద్దని సూచించారు. అలాగే మూడు హెల్ప్ లైన్ నంబర్లను కూడా ప్రకటించారు. ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో 1100, 1070, 1077 నంబర్లకు ఫోన్ చేయాలాని తెలిపారు. ఈ విపత్కర పరిస్థితుల్లో ప్రజలంతా ప్రభుత్వానికి సహకరించాలని ఆయన కోరారు. వాతావరణ శాఖ తెలిపిన వివరాల ప్రకారం ఇప్పటివరకు హిమాచల్ ప్రదేశ్‌లోని సోలన్, ఉనా జిల్లాలో అత్యధికంగా 17 సెంటీ మీటర్ల వర్షపాతం నమోదైంది. ఆ తర్వాత ముడిలో 12 సెంటీ మీటర్లు, సిమ్లాలో 9 సెంటీ మీటర్లు, ధర్మశాలలో 9 సెంటీ మీటర్ల వర్షపాతం నమోదైంది.మరోవైపు భారీ వర్షాలతో ఉత్తర భారతదేశం వణికిపోతోంది. కొండచరియలు విరిగిపడటం, వరద బీభత్సంతో భారీ నష్టం సంభవించింది. ఇప్పటివరకు 28 మంది మృతిచెందినట్లు అధికారులు చెబుతున్నారు. జమ్మూకశ్మీర్, లడఖ్, హిమాచల్ ప్రదేశ్‌లలో మరికొన్ని రోజులు భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరికలు జారీచేశారు. 1982 తర్వాత ఢిల్లీలో జూలైలో అత్యధిక వర్షపాతం నమోదు కావడం ఇదే తొలిసారి. యమునా నది నీటి మట్టం పెరిగే

అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీచేశారు. భారీ వర్షాల కారణంగా ఢిల్లీ, గురుగ్రామ్, నోయిడా, ఎన్‌సిఆర్‌లలో పాఠశాలలు మూసివేశారు.హిమాచల్ ప్రదేశ్‌లో భారీవర్షాల కారణంగా నదులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. వికాస్‌నగర్ సమీపంలో హిమాచల్ ప్రదేశ్ రోడ్‌వేస్ బస్సు వరదల్లో చిక్కుకుపోయింది. స్థానికుల సాయంతో ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు. బస్సు వరద కాలువలో చిక్కుపోయిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

పెండింగ్‌లో ఉన్న అంశాలను త్వరగా పరిష్కరించాలి

- పలువురు కేంద్ర కార్యదర్శులతో సి.ఎస్.శాంతి కుమారి భేటీ

హైదరాబాద్, జూలై 10(ఎక్స్ ప్రెస్ న్యూస్); :: రాష్ట్రంలోని పలు అభివృద్ధి పథకాలకు సంబంధించి కేంద్రం వద్ద పెండింగ్ లో ఉన్న సమస్యలను త్వరగా పరిష్కరించాలని కోరుతూ న్యూ ఢిల్లీలోని పలువురు కేంద్ర కార్యదర్శులతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సోమవారం కలసి విజ్ఞప్తి చేశారు. ఒక రోజు పర్యటనకై న్యూ ఢిల్లీ వెళ్లిన సి.ఎస్, కేంద్ర రక్షణ శాఖ కార్యదర్శి గిరిధర్ , కేంద్ర పర్యావరణ, అటవీ శాఖ కార్యదర్శి లీలా నందన్, కేంద్ర రహదారులు, రవాణా, జాతీయ రహదారుల శాఖ కార్యదర్శి అనురాగ్ జైన్ లతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. రాష్ట్రంలోని పలు పెండింగ్ ప్రాజెక్ట్ లకు సంబంధించి అనుమతులను జారీ చేయాలని సి.ఎస్ కోరారు. ప్రధానంగా, ప్యారడైస్ జంక్షన్ నుండి కండ్ల కోయా ఓ.ఆర్.ఆర్ వరకు, ప్యారడైజ్ నుండి కరీంనగర్, రామగుండం మార్గంలోని ఓ.ఆర్.ఆర్ వరకు నిర్మించ తలపెట్టిన రెండు ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి, అదే విధంగా మెహదీపట్నం జంక్షన్ లో ప్రతిపాదిత స్కై- వాక్ నిర్మాణ పనులకు అవసరమైన మొత్తం 150.39 ఎకరాల రక్షణ శాఖ భూములను రాష్ట్ర ప్రభుత్వానికి బదలాయింపు చేయాలని సి.ఎస్ శాంతి కుమారి కేంద్ర రక్షణ శాఖ కార్యదర్శి గిరిధర్ ను కోరారు. రక్షణ శాఖ భూములకు సరిపడా ప్రత్యామ్నాయ భూములను కూడా అందిస్తామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. సి.ఎస్ శాంతి కుమారి చేసిన విజ్ఞప్తులపై కేంద్ర రక్షణ శాఖ కార్యదర్శి స్పందిస్తూ, ఈ విషయంలో సంబంధిత వివరాలను తెప్పించుకొని త్వరలోనే తగు నిర్ణయం తీసుకోగలమని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో సి.ఎస్ శాంతి కుమారి తోపాటు, రాష్ట్ర ప్రభుత్వ రవాణా, రోడ్లు భవనాల శాఖ కార్యదర్శి శ్రీనివాస రాజు, తెలంగాణా భవన్ రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్ లు పాల్గొన్నారు.అనంతరం, కేంద్ర పర్యావరణ, అటవీ శాఖ కార్యదర్శి లీలా నందన్ ను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కలిశారు. జాతీయ వన్య ప్రాణి సంరక్షణ బోర్డు లో పెండింగ్ లో ఉన్న రాష్ట్ర ప్రభుత్వానికి సంబందించిన 60 ప్రతిపాదనలకు ఆమోదం తెలుపాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. తీవ్రవాద ప్రభావిత ప్రాంతాలు, పీ.ఎం.జీ.ఎస్.వై పనులకు సంబందించి త్వరిత గతిన అటవీ శాఖ అనుమతులు ఇవ్వడానికి నేషనల్ బోర్డు ఫర్ వైల్డ్ లైఫ్ కమిటీ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి నిర్ణయం తీసుకోవాలని సి.ఎస్ కోరారు.

గతేడాది నాకు మాట ఇచ్చి ఎందుకు మరిచిపోయారు

-పచ్చి కుండపై నిలబడి భవిష్యవాణి చెప్పిన మాతంగి స్వర్ణలత

హైదరాబాద్ జూలై 10 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి లష్కర్ బోనాలు ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. యావత్ తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఎదురు చూసే రంగం కార్యక్రమంలో మాతంగి స్వర్ణలత పచ్చి కుండపై నిలబడి భవిష్యవాణి చెప్పారు. "ఈ ఏడాది పూజలను ఎలాంటి లోపం లేకుండా సంతోషంగా అందుకున్నాను. గతేడాది నాకు మాట ఇచ్చి ఎందుకు మరిచిపోయారు. కావాల్సినంత బలాన్ని ఇచ్చాను, మీతోనే నేను ఉంటాను. వర్షాలు వస్తాయి కానీ కొంచం ఒడిదుడుకు అవుతుంది. అగ్నిప్రమాదాలు కూడా జరుగుతూనే ఉంటాయి. భయపడాల్సిన అవసరం లేదు. నా వద్దకు వచ్చిన ప్రజలను సుఖసంతోషాలతో చూసుకునే భారాన్ని మోస్తాను. ఐదు వారాల పాటు నాకు సాక పెట్టాలి. నైవేద్యం, టెంకాయ కొట్టాలి. ప్రతీ గడపను కాపాడే బాధ్యత నాదే. ఏది బయట పెట్టాలో ఏది పెట్టకూడదో నాకు మాత్రమే తెలుసు. ఇవన్నీ కడుపులో దాచుకొనేది నేనే.. తప్పనిసరిగా నాలోనే దాచుకొని ఉంటాను.. మీరు చేసే పూజలు అందుకుంటాను.. వచ్చే ఏడాది అన్ని పూజలు జరిపించండి.." అంటూ స్వర్ణలత భవిష్యవాణి వినిపించారు.మరోవైపు రంగం కార్యక్రమం చూసి భవిష్యవాణిని వినేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. రంగం కార్యక్రమం కోసం ఆలయ సిబ్బంది అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. గత ఏడాది ప్రభుత్వంపై, అధికారులపై అమ్మవారు కన్నెర్ర చేసిన విషయం తెలిసిందే. తన నిధులు కాజేస్తున్నారంటూ అమ్మ ఆగ్రహం వ్యక్తం చేసింది. మాతంగి స్వర్ణలత భవిష్యవాణి అనంతరం ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని అంబారీపై ఊరేగించనున్నారు. ఆ తరువాత పోతరాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలు ఆకర్షణీయంగా నిలవనున్నాయి. సాయంత్రం పోటెళ్ళతో వలహారం బండ్లు...ఊరేగింపు జరుగనుంది.

రాజకీయాల్లో నీతిమంతులు రాకపోతే నీతిలేని వారే రాజ్యమేలుతారు -జస్టిస్ ఎన్.వి. రమణ

హైదరాబాద్, జులై 10: నేటి రాజకీయాలు పూర్తిగా భ్రష్టుపట్టాయని సుప్రీం కోర్టు మాజీ చీఫ్ జస్టిస్ ఎన్ వి రమణ ఆవేదన వ్యక్తం చేశారు రాజకీయాల్లో వికృత ఘటనలు చూస్తున్నామని అన్నారు. అమెరికాలోని ఫిలడెల్ఫియాలో జరుగుతున్న 23వ తానా మహాసభల్లో జస్టిస్ ఎన్.వి.రమణ ప్రసంగిస్తూ, పార్టీల నిర్వహణను ప్రైవేటు సంస్థలకు అప్పగిస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు.

ప్రజలతో సంబంధం లేనివారు పార్టీలెలా నడుపుతారని,రాజకీయాల్లో ప్రమాణాలు పూర్తిగా పడిపోతున్నాయని పేర్కొన్నారు. సోషల్ మీడియాలో స్త్రీలను అసభ్యంగా చిత్రీకరిస్తూ, అభూతకల్పనలతో అభాసుపాలు చేస్తున్నారని అన్నారు. దుష్ప్రచారమే ఎన్నికల వ్యూహంగా మారిందని . మేనిఫెస్టో గురించి మాట్లాడే అవకాశమే లేకుండా పోయిందని వివరించారు. సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజలను పక్కదోవ పట్టిస్తున్నారని అంటూ ప్రలోభ అంశాలకు ప్రాధాన్యత పెంచి ఓట్లు దండుకుంటున్నారని విమర్శించారు..

ప్రజాస్వామ్యం పరాజయం పాలవుతోందని జస్టిస్ ఎన్.వి.రమణ ఆందోళన వ్యక్తం చేశారు. యువత, మేధావులు రాజకీయాల్లో క్రియాశీల పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. రాజకీయాల్లో నీతిమంతులు రాకపోతే నీతిలేని వారే రాజ్యమేలుతారని కోట్ చేశారు.. .వారు చేసే నష్టాన్ని పూడ్చడానికి దశాబ్దాలు పడుతుందని వివరించారు.ఎన్టీఆర్‌కు భారతరత్న ఇచ్చేవరకు తెలుగువారు విశ్రమించొదని పిలుపు ఇచ్చారు. విద్యార్థులను రాజకీయాలకు దూరం చేయడం వల్లే అధోగతి పాలవుతున్నామని,. కళాశాల స్థాయి నుంచి విద్యార్థులు రాజకీయాల్లోకి రావాలి." అని రమణ పిలుపు ఇచ్చారు..

ఆ రెండు పార్టీల వల్లే దేశం సర్వనాశనం : మంత్రి శ్రీనివాస్ గౌడ్

మహబూబ్ నగర్, జూలై 10 : మన దేశం కంటే వైశాల్యంలో ఎంతో చిన్నగా ఉన్న దేశాలు సైతం అభివృద్ధిలో దూసుకుపోతున్నాయని కానీ, స్వాతంత్రం ఏర్పడిన తర్వాత దేశాన్ని పాలించిన కాంగ్రెస్, బిజెపి ప్రభుత్వాల తీరువల్ల దేశం నేటికీ అభివృద్ధి చెందలేదని ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఒకప్పుడు ఎంతో వెనుకబడిన దక్షిణ కొరియా లాంటి దేశాలు నేడు ఎంతో అభివృద్ధి చెందాయని మంత్రి తెలిపారు.

జిల్లా కేంద్రంలోని వీరన్నపేట నీలకంఠ స్వామి దేవాలయం కమ్యూనిటీ హాల్ వద్ద ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో బీజేపీ నాయకుడు తాళ్ల శ్రీనివాసులు సహా ఆయన ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకుడు నరేశ్ కుమార్ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు సుమారు 100 మందికి పైగా మంత్రి సమక్షంలో అధికార బీఆర్ఎస్ పార్టీలో చే

స్వదేశీ 'ఆయుష్'తో ఆరోగ్య సౌభాగ్య భారతం..!

09 నవంబర్ 2014లో కేంద్రప్రభుత్వం ఏర్పాటు చేసిన 'మినిస్ట్రీ ఆఫ్ ఆయుష్' (అనగానే ఆయుర్వేద, యోగా అండ్ నాచురోపతి, యునానీ, సిద్ధ, హోమియోపతి వైద్య విధానాలు) ద్వారా ప్రజారోగ్య సిద్ధికి అలోపతి విధానంతో పాటు భారతీయ స్వదేశీ వైద్య విద్యను అభివృద్ధి చేయడం, వాటి పరిశోధనలకు ఊతం ఇవ్వడం లాంటి సకారాత్మక చర్యలు తీసుకోవడానికి మార్గాలు సుగమం అయ్యాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనాల ప్రకారం ప్రతి ఏట ఇండియాలో దాదాపు 1.7 మిలియన్లు హృద్రోగ సమస్యలతో మరణిస్తున్నట్లు తేలింది. మన దేశం మధుమేహ రుగ్మతలకు నెలవుగా, 77 మిలియన్ల డయాబెటిక్ రుగ్మతలు కలిగిన ప్రజలతో రెండవ అతి పెద్ద డయాబెటిస్ కేంద్రంగా పేరు గాంచింది. ప్రతి ఏట మధుమేహం, కాన్సర్, గుండె, ఊపిరితిత్తుల సమస్యలతో 5.8 మిలియన్ల భారతీయులు మరణిస్తున్నారు. ప్రతి నలుగురు భారతీయుల్లో ఒకరు (25 శాతం) ఇలాంటి సంక్రమించని వ్యాధుల (నాన్-కమ్యూనికెబుల్ డిసీజెస్) బారిన పడుతన్నారని అంచనా. వైద్య ఆరోగ్య ఖర్చుల కారణంగా ఏడాదికి 4 కోట్ల భారతీయులు దారిద్ర్య రేఖ దిగువన చేరుతున్నారు.

ఆయుర్వేద వైద్య విధానం:

ఆయుష్షును కాపాడి మానసిక శారీరక అభివృద్ధి దిశగా నడిపే వేద శాస్త్రమే ఆయుర్వేదంగా 5000 ఏండ్ల కాలం నుంచి భారత్‌లో ప్రచార ఆచరణలో ఉంది. దేహం, ఇంద్రియాలు, మనసు, ఆత్మల సమ్మిళితమే జీవితమని భావించే ఆయుర్వేద శాస్త్రం వాత, పిత్త, కఫాల సమ్మేళనంగా భావిస్తుంది. ఆయుర్వేదం ప్రకారం శరీర మౌళిక కణజాలంలో రస, మాన్స, మేధ, అస్థి, మజ్జా, శుక్ర వర్గాలు ఉంటాయని, వ్యర్థాలలో మల, మూత్ర, స్వేదాలు బహిర్గతం అవుతాయని వర్ణించబడింది. ఆయుర్వేదం ప్రకారం మానవ శరీరం దోషం, ధాతువు, మలం, అగ్ని అనబడే నాలుగు అంశాలకు ప్రాధాన్యం ఇస్తుంది. ఆహారం తీసుకోవడం, జీర్ణం కావడం, అధిశోషణం, ఆహార జీవక్రియ, శరీరంలో కలవడం లాంటి క్రియలతో ఆరోగ్యం ప్రభావితం అవుతుందని ఆయుర్వేదం నమ్ముతుంది.

యోగా శాస్త్రం:

యోగా పితామహుడు మహర్షి పతంజలి ప్రవేశ పెట్టిన 'యోగా సూత్ర'లో యమ, నియమ, ఆసన, ప్రాణాయామ, ప్రత్యాహార, ధారణ, దయన, సమాధి అనబడే ఎనిమిది అంశాలు 'అస్టాంగ యోగా'గా మానవ శరీర సమగ్రాభివృద్ధిలో దోహదపడతాయని వర్ణించబడింది. శరీర ధారుడ్యం, ఆరోగ్య సంరక్షణ, రోగనిరోధకశక్తి పెంచడానికి అష్టాంగ యోగాశాస్త్రం ఉపయోగపడుతుంది. వ్యాయామ సాధనల సమాహారాల హిందూ ఆధ్యాత్మిక రూపమే యోగా శాస్త్రమని చెప్పబడింది.

నాచురోపతి లేదా ప్రకృతి వైద్యవిధానం:

సనాతన భారత వేదాలు, గ్రంథాల్లో నాచురోపతి తత్వ పునాదులు కనిపిస్తాయి. ఔషధాలు వాడకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి నాచురోపతి ఉపయోగపడుతుంది. పంచభూతాలైన గాలి, నీరు, భూమి, అగ్ని, ఆకాశాలతో కూడిన ప్రకృతిలో ఆహారపు అలవాట్లను మార్చుకుంటూ రోగ నివారణ చేసే ప్రక్రియను నాచురోపతి లేదా ప్రకృతి వైద్య విధానం అంటాం.

యునానీ వైద్యవిధానం:

యునాని వైద్య విధానంలో ఆరోగ్యం, అనారోగ్య స్థితుల పలు దశలు వర్ణించబడ్డాయి. శరీరంలోని రక్తం, కఫఫం (ఫ్లీమ్), సఫ్రా (యెల్లో బైల్), సౌదా (బ్లాక్ బైల్) అనబడే నాలుగు ద్రవ వ్యవస్థలు ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తాయని యునాని శాస్త్రం తెలుపుతుంది. రక్తం వేడిగా, తెమడ లేదా కఫం చల్లగా, సఫ్రా వేడిగా పొడిగా, సైదా చల్లగా ఉంటాయి. ఈ ద్రవాల స్వభావాన్ని బట్టి వ్యక్తుల స్వభావాలు వేరు వేరుగా ఉంటాయని యునానీ తెలుపుతుంది.

సిద్ధ వైద్యవిధానం:

ద్రవిడుల కాలపు దక్షిణ భారతీయ అతి పురాతన సిద్ధ విధానంలో 18 ఆరోగ్య సిద్ధార్థులు రూపొందించిన వైద్యవిధానమే సిద్ధ వైద్యంగా ప్రచారం అయ్యింది. ఈ 18 మంది సిద్ధార్థుల్లో ముఖ్యమైన అగస్త్యుడిని సిద్ధ వైద్య పితామహుడిగా పిలుస్తాం. జీవిలో మనసు, శరీరమనే రెండు భాగాలు ఉంటాయని, ఆరోగ్యవంతుడిలో మనసు, శరీరం శక్తివంతంగా ఉంటాయని సిద్ధ వైద్య విధానం చెబుతుంది.

హోమియోపతి వైద్యవిధానం:

ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొందిన హోమియోపతి (హోమోయిస్ అనగా ఒకే రకమైన అని, పేథోస్ అనగా బాధ, రోగ లక్షణం) వైద్య విధానంలో వ్యాధిని మాన్పించే సహజ సూత్రాలు పేర్కొనబడినవి. ఈ వైద్యం 'సమః సమం, షమయతి' అను పద్ధతి ద్వారా జరుగుతుంది. గత రెండు శతాబ్దాలుగా హోమియో వైద్యం ఎక్కువగా ఆచరించబడుతున్నది. హిమాలయ ప్రాంత జమ్ము కశ్మీర్, లడక్, హిమాచల్, పశ్చిమ బెంగాల్, సిక్కిం, అరుణాచల్ ప్రదేశ్‌ల్లో ఆచరించే మరో వైద్యవిధానంగా 'సోవ-రిగ్పా'కు కూడా ఆదరణ ఉంది.

అసంబద్ధ జీవనశైలితోనే అనారోగ్యాలు:

దేశవ్యాప్తంగా సర్వసాధారణంగా కనిపిస్తున్న పలు అనారోగ్యాలకు ప్రధాన కారణం అసంబద్ధ జీవనశైలి, అపరిశుభ్ర పరిసరాల్లో జీవనమే అని గమనించాలి. పోషకాహారం, శారీరక శ్రమ లేదా వ్యాయామం, పొగాకు ఉత్పత్తులు/ఆల్కహాల్ దురలవాట్లకు దూరంగా ఉండడం, ఖర్చులేని యోగాభ్యాసం లాంటి సాధారణ జాగ్రత్తలు తీసుకోవడంతో కుటుంబంలో ఆరోగ్యభాగ్యాలు వెల్లివిరుస్తాయని మరిచిపోరాదు. ఈ కారణాలతోనే కేంద్రప్రభుత్వం 'ఆయుష్' మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయడం జరిగింది. సాధారణ జనానికి ఈ వైద్య ఆరోగ్య విధానాల పట్ల అవగాహన కల్పించడం, అసంబద్ధ అనుమానాలను నివృత్తి చేయడం, మౌళిక వనరుల కల్పన, నిపుణులను అందుబాటులో ఉంచడానికి ఆయుష్ మంత్రిత్వ శాఖ కృషి చేస్తున్నది. మనదైన వైద్య విధానమైన హోమియోపతి రంగ కళాశాలల్లో వసతులు పెంచడం, కొత్త కళాశాలలతో పాటు వైద్యశాలలను ఏర్పాటు చేయడం, పరిశోధనలను ప్రోత్సహించడం, ఔషధ వృక్షాలు/మె?క్కలను పెంచడం లాంటి చర్యలు తీసుకోవాలి.

నేడు బహుళ ఆదరణ కలిగిన అలోపతి వైద్యవిధానాన్ని క్రమంగా తగ్గించుక'ఆయుష్' ప్రకటించిన ఆయుర్వేద, యోగా అండ్ నాచురోపతి, యునానీ, సిద్ధ, హోమియోపతి అనబడే అత్యంత పురాతన స్వదేశీ వైద్యవిధానాలను ఆచరిస్తూ "ఔషధాలు వాడకుండా ఆరోగ్యం' అనబడే నినాదంతో భారతీయులు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకుందాం.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

న్యూఢిల్లీలో జూలై 14న "ఎఫ్‌పిఓల ద్వారా పిఏసిఎస్‌లను బలోపేతం" అనే అంశంపై ఏర్పాటైన ఒక రోజు మెగా సదస్సు

న్యూఢిల్లీ, జులై 10:న్యూఢిల్లీలో జూలై 14న "ఎఫ్‌పిఓల ద్వారా పిఏసిఎస్ లను బలోపేతం" అనే అంశంపై ఏర్పాటైన ఒక రోజు మెగా సదస్సును కేంద్ర హోం, సహకార మంత్రి శ్రీ అమిత్ షా ప్రారంభిస్తారు. రైతు ఉత్పత్తి సంస్థల (ఎఫ్‌పిఓ) ద్వారా ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలను (పిఏసిఎస్) బలోపేతం చేయడానికి గల అవకాశాలను మెగా సదస్సులో చర్చిస్తారు.

సదస్సులో ఈ రంగానికి చెందిన నిపుణులు, దేశవ్యాప్తంగా ఉన్న ఎఫ్‌పిఓ లకు చెందిన ప్రతినిధులు పాల్గొంటారు. కేంద్ర సహకార మంత్రిత్వ శాఖ సహకారంతో నేషనల్ కోఆపరేటివ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఔఅఆఅ) ఈ మెగా సదస్సును నిర్వహిస్తోంది.

ఎఫ్‌పిఓ లో రైతులు సభ్యులుగా ఉంటారు. వనరులను సమీకరించడం, రైతుల బేరసారాల శక్తిని ఎక్కువ చేసి ఉత్పత్తికి ఎక్కువ ధర పొందడానికి ఎఫ్‌పిఓ సహకరిస్తుంది." సహకారం ద్వారా సమృద్ధి'' సాధించాలి అన్న ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ ఆశయాలకు అనుగుణంగా శ్రీ అమిత్ షా కృషితో ఇటీవల సహకార రంగంలో 1100 ఎఫ్‌పిఓ లను ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారు.

సహకార మంత్రిత్వ శాఖ నుంచి అందిన ప్రతిపాదన మేరకు వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ ఇటీవల ఎన్సీడీసీ కి అదనపు బ్లాకులను కేటాయించి సహకార రంగంలో 1100 ఎఫ్‌పిఓ ల ఏర్పాటుకు సహకరించింది. ఈ పథకం కింద పిఏసిఎస్ ల పనితీరు మెరుగుపడేలా చూసి సహకార రంగాన్ని బలోపేతం చేయడానికి అవసరమైన సహకారం అందిస్తారు. చిన్న సన్నకారు రైతుల సంక్షేమం లక్ష్యంగా పథకం అమలు జరుగుతోంది.

ఎఫ్‌పిఓ పథకం కింద ప్రతి ఎఫ్‌పిఓ కి రూ.33 లక్షల ఆర్థిక సహాయం అందిస్తారు. ఎఫ్‌పిఓలను ప్రోత్సహించి, వాటి పని తీరు మెరుగుపడేలా చూసేందుకు క్లస్టర్ ఆధారిత వ్యాపార సంస్థల తరగతి ఒక్కో ఎఫ్‌పిఓ కి 25 లక్షలు రూపాయల ఆర్థిక సహకారం అందుతుంది.

వ్యవసాయాన్ని స్థిరంగా సాగించడానికి, జీవనోపాధి అవకాశాలు ఎక్కువ చేయడం, వ్యవసాయంపై ఆధారపడిన జీవిస్తున్న వారి జీవన ప్రమాణాలు మెరుగుపరచంలో ఎఫ్‌పిఓలు కీలక పాత్ర పోషిస్తున్నాయి చిన్న, సన్నకారు రైతులు/ ఉత్పత్తిదారులు తమ ఉత్పత్తులకు మెరుగైన ధరను పొందేందుకు, రవాణా ఖర్చు తగ్గించడానికి,మొత్తం ఉత్పాదకతను పెంచడంలో ఎఫ్‌పిఓ ల పాత్ర కీలకంగా ఉంటుంది.

ఎఫ్‌పిఓ పథకం పరిధిలోకి పిఏసిఎస్ లను తీసుకు రావడానికి కేంద్ర ప్రభుత్వం చర్యలు అమలు చేస్తోంది. దీనివల్ల రైతులు తమ వ్యాపార కార్యకలాపాలు విస్తరించడానికి అవకాశం కలుగుతుంది. వ్యవసాయానికి అవసరమైన ముడి సరుకుల సేకరణ, వ్యవసాయ పరికరాల సేకరణ, ప్రాసెసింగ్ , గ్రేడింగ్, ప్యాకింగ్ లాంటి కార్యక్రమాలు అమలు చేసి విలువ జోడింపు కార్యక్రమాలు సమర్థంగా చేపట్టడానికి అవకాశం కలుగుతుంది.

పిఏసిఎస్ లలో దాదాపు 13 కోట్ల మంది రైతులు సభ్యులుగా ఉన్నారు, స్వల్పకాలిక రుణాలు, విత్తనాలు, ఎరువులు మొదలైన కార్యక్రమాలను పిఏసిఎస్ లు అమలు చేస్తున్నాయి. ప్రస్తుతం దేశంలో 86% కంటే ఎక్కువ మంది చిన్న,సన్నకారు రైతులు ఉన్నారు.

చిన్న, సన్నకారు రైతులకు మెరుగైన సాంకేతికత,రుణ పరపతి అందించడం,నాణ్యమైన విత్తనాలు సరఫరా చేసి ఉత్పత్తుల నాణ్యత ఎక్కువ చేసి రైతులకు మార్కెట్ అవకాశాలు అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఉంది. దీనిని గుర్తించిన ప్రభుత్వం పిఏసిఎస్ లో సభ్యత్వం ఉన్న రైతులు ఎఫ్‌పిఓ లను ఏర్పాటు చేసుకోవడానికి ప్రోత్సాహం అందిస్తూ చర్యలు అమలు చేస్తోంది. దీనిలో భాగంగా కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో 10,000 రైతు ఉత్పత్తిదారుల సంస్థల (ఎఫ్‌పిఓలు) ఏర్పాటు చేయడానికి కేంద్ర ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది.

ఉత్పత్తి,ఉత్పాదకత పెంచడాని ,పంట అనంతర సౌకర్యాలు కల్పించడం, సహకార సంఘాల ఏర్పాటు, సహకార సంఘాలను ప్రోత్సహించడం, సహకార సంస్థలకు అవసరమైన ఆర్థిక సహకారం అందించడం లాంటి కార్యక్రమాలను సహకార మంత్రిత్వ శాఖ పరిధిలో చట్టబద్ధంగా ఏర్పాటైన నేషనల్ కోఆపరేటివ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ అమలు చేస్తోంది 2022-23 ఆర్థిక సంవత్సరంలో వ్యవసాయ ప్రాసెసింగ్, బలహీన వర్గాలు, సహకార సంఘాల కంప్యూటరీకరణ, సర్వీస్, క్రెడిట్ యూత్ కోఆపరేటివ్‌ల ఏర్పాటు లాంటి కార్యక్రమాల అమలు కోసం నేషనల్ కోఆపరేటివ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్41,031.39 కోట్ల రూపాయలు సమకూర్చింది.

అధిష్టానంతో అమీతుమీ తేల్చుకునేందుకు సిద్ధమయిన కడియం -తాటికొండ

జనగామ జూలై 10 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: స్టేషన్ ఘనపూర్ రాజకీయాలు ఆసక్తికరంగా మారాయి. మరోవైపు బీఆర్ఎస్ అధిష్టానానికి పరీక్షగా మారాయి. స్టేషన్ ఘనపూర్ బీఆర్ఎస్ టికెట్‌పై అధిష్టానంతో అమీతుమీ తేల్చుకునేందుకు కడియం శ్రీహరి-తాటికొండ రాజయ్య సిద్ధమయ్యారు. ఎవరికి టికెట్ ఇచ్చి మరొకరికి ఇవ్వకున్నా ఇబ్బందే. ఇద్దరికీ ఒకే పార్టీ నుంచి టికెట్ ఇవ్వడం సాధ్యం కాదు. మొత్తమ్మీద స్టేషన్ ఘనపూర్ రాజకీయాలు అధిష్టానానికి పరీక్షగా మారాయి. తనపై రాజయ్య చేసిన సంచలన ఆరోపణలను పార్టీ దృష్టికి తీసుకెళ్లేందుకు కడియం ప్రయత్నాలు చేస్తున్నారు. పార్టీ పెద్దలను కలిసేందుకు కడియం శ్రీహరి వెళ్లారు. అధిష్టానం పెద్దల సూచనల తర్వాతే కడియం స్పందించే అవకాశం ఉంది. వచ్చే ఎన్నికల్లో పోటీకి ఇద్దరు నేతలూ సిద్ధమవుతున్నారు. అధిష్టానం చూపు ఎవరివైపు అనే దానిపై సర్వత్రా చర్చ జరుగుతోంది. దమ్ముంటే కడియం శ్రీహరి తనతో చర్చకు రావాలని రాజయ్య సవాల్ విసురుతున్నారు.

ఎంపీ విజయేంద్రప్రసాద్‌తో బండి సంజయ్ భేటీ.. సినిమా కోసమేనా?

హైదరాబాద్ జూలై 10 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ప్రముఖ సినీ రచయిత, రాజ్యసభ సభ్యుడు విజయేంద్రప్రసాద్‌తో ఎంపీ బండి సంజయ్ భేటీ అయ్యారు.

ఆదివారం రాత్రి హైదరాబాద్‌లోని ఆయన నివాసానికి వెళ్లిన బండి అరగంటకు పైగా పలు విషయాలపై చర్చించారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొన్న వరంగల్ సభలోని బండి ప్రసంగాన్ని తిలకించారు. ప్రసంగం పూర్తిగా విన్నాక బండికి పలు సలహాలు, సూచనలు విజయేంద్రప్రసాద్ చేసినట్లు తెలియవచ్చింది. అయితే ఈ భేటీ వెనుక ఏం జరిగింది.. ఈ సమయంలోనే ఎందుకు భేటీ అయ్యారు.. అనేది తెలియట్లేదు గానీ సోషల్ మీడియాలో, బీజేపీ, బీఆర్కాగా.. బీజేపీ జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డా సూచన మేరకు బండి.. విజయేంద్రప్రసాద్ ఇంటికెళ్లి భేటీ అయ్యారని విశ్వసనీయ వర్గాల సమాచారం.

ఆ మధ్య 'రజాకార్ ఫైల్స్' సినిమాకు దర్శకత్వం వహించాల్సిందిగా సీనియర్ నేతలు తరుణ్ చుగ్, బండి సంజయ్‌గా కోరినట్లు వార్తలు వచ్చాయి. అయితే ఇప్పుడు తెలంగాణలో ఎన్నికలు సమీపిస్తుండటంతో మరోసారి నడ్డా ప్రస్తావనకు తీసుకురావడంతో సినిమా గురించి చర్చించినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా గతంలో ఆయన రజాకార్ల ఆగడాలపై దర్శకత్వం వహించిన 'రాజన్న' సినిమా గురించి ప్రస్తావన వచ్చిందని సమాచారం. తెలంగాణ చరిత్రతో ముడిపడిన అంశాలు, గతంలో హైదరాబాద్ రాష్ట్రంలో పేదలపై జరిగిన అరాచకాలు, దాష్టీకాలపై 'రజాకార్ ఫైల్స్'సినిమా తీసేందుకు బీజేపీ విశ్వప్రయత్నాలు చేస్తోందని సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. బండి సంజయ్ ఇలా ప్రత్యేకంగా ఇంటికెళ్లి మరీ భేటీ కావడం ఇది రెండోసారి. దీంతో సినిమా గురించే అనే వార్తలకు మరింత బలం చేకూరినట్లయ్యింది.ఎస్ శ్రేణులు కెళ్లి మరీ భేటీ అయ్యారు.. అట్లుంటది మరి సినిమావోళ్లతోని అని నెటిజన్లు కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. భేటీకి సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియా కనిపించడంతో అప్పట్లో ఈ బండి సంజయే కదా.. 'ఆర్ఆర్ఆర్' మూవీ రిలీజ్ టైమ్‌లో హడావిడి చేసిందని గుర్తుకు తెచ్చుకుని మరీ విమర్శలు గుప్పిస్తున్నారు. అప్పట్లో సినిమాను, డైరెక్టర్ రాజమౌళిని విమర్శించారు. కాగా.. రాష్ట్రపతికోటాలో పెద్దల సభకు కేంద్రం రికమెండ్ చేయడంతో సోషల్ మీడియాలో రాజమౌళికి, ఆయన తండ్రికి శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. అయితే.. బండిపై మాత్రం ఓ రేంజ్‌లో నెటిజన్లు, బీఆర్ఎస్ కార్యకర్తలు ట్రోల్ చేసిన విషయం తెలిసిందే. ఇప్పటికి రెండుసార్లు విజయేంద్రప్రసాద్‌తో ఇంటికెళ్లి మరీ భేటీ అయ్యారు.. అట్లుంటది మరి సినిమావోళ్లతోని అని నెటిజన్లు కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు.

ఓర్వకల్లులో దొంగల బీభత్సం

అమరావతి, జులై 10: ఓర్వకల్ గ్రామంలో సోమవారం తెల్లవారు జామున దొంగలు బీభత్సం సృష్టించారు. ఓర్వకల్లో నివాసం ఉంటున్న వన్నూరు సోమన్న ఇంటిలో బీరువా పగలగొట్టి 14 తులాల బంగారం, రూ.75 వేల నగదు దోచుకెళ్ళారు. ఎస్సై మల్లికార్జున సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలిస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

ఘాట్ రోడ్ భద్రతకు సమగ్ర ప్రణాళిక : టిటిడి ఈఓ ధర్మారెడ్డి

తిరుపతి, జులై 10:తిరుపతి - తిరుమల ఘాట్ రోడ్లపై జరిగే ప్రమాదాలను నివారించడానికి తమ నిఘా భద్రతా విభాగం, పోలీసు శాఖా సమన్వయంతో పటిష్టమైన సమగ్ర ప్రణాళికను రూపొందించాలని టి టి డి కార్యనిర్వహణాధికారి ఏవీ ధర్మారెడ్డి నిర్దేశించారు. ఈరోజు తిరుపతిలోని టీటీడీ పరిపాలనా భవనంలోని టీటీడీ ఈవో ఛాంబర్‌లో ఆయన ఘాట్‌రోడ్లు ప్రమాదాల నివారణ, ముందస్తు చర్యలపై ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆ సమావేశం లో ధర్మారెడ్డి మాట్లాడుతూ? తిరుపతి ? తిరుమల ఘాట్‌రోడ్లలో భద్రతను పటిష్టం చేసేందుకు పటిష్టమైన యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని ఈ విషయంలో టీటీడీ సీవీఎస్‌వో, జిల్లా పోలీసు సూపరింటెండెంట్ కలిసి ఉత్తమ ప్రతిపాదనలు రూపొందించాలని కోరారు. ఇతర ముఖ్యమైన చర్యల్లో భాగంగా ఘాట్ రోడ్లపై ప్రమాదం జరిగినప్పుడల్లా, ఆ కేసును వెంటనే స్విమ్స్ , బర్డ్ లకు రిఫర్ చేయడమే కాక సంబంధిత ఆసుపత్రికి సమాచారం తెలియచేసి ఆ ఆసుపత్రుల్లో ఎటువంటి ఆలస్యం లేకుండా క్షతగాత్రులకు చికిత్స చేయించడానికి ఒక యాక్షన్ టీమ్ సిద్ధంగా ఉండాలన్నారు.

అందులో భాగంగా తిరుమలలో వైకుంఠం నుండి టెంపుల్ పాయింట్ వరకు ఉన్న దారితో పాటు రెండు ఘాట్ రోడ్లు, రెండు ఫుట్‌పాత్ మార్గాలకు సంబందించిన నాలుగు ఎంట్రీ పాయింట్ల వద్ద 100% నిఘా ఉండేలా చేయాలన్నారు. తిరుపతిలో వాహనాల డ్రైవర్లకు ప్రత్యామ్నాయ సౌకర్యాలను అందించే అవకాశాలను, తిరుమలలో ప్రీ-పెయిడ్ టాక్సీ వ్యవస్థలను అమలు చేయడానికి స్థలాలను గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. ఘాట్ రోడ్లపై తరచుగా ప్రమాదాలకు గురయ్యే వాహనాల రాకపోకలను నిషేధించడంతో పాటు ఘాట్‌లపై నిఘా కోసం టీటీడీ సెక్యూరిటీ పోస్టులను ఏర్పాటు చేయాలన్నారు.

రెండు ఘాట్ రోడ్లలో వాహనాల కార్యకలాపాలు ప్రారంభమయ్యే సమయంలో, రవాణా సజావుగా ఉండేలా ఆ సమయంలో ఆర్టీసీ తరపున సూపర్‌వైజర్ అందుబాటులో ఉండేలా చూడాలని, రోడ్డు భద్రత చర్యల్లో భాగంగా రెండు బస్సుల మధ్య సరైన దూరం ఉండేలా డ్రైవర్లకు మార్గనిర్దేశం చేయాలని ధర్మారెడ్డి సూచించారు. అవ్వాచారి కోన మొదలైన ప్రమాదకరమైన ప్రదేశాలలో రోలర్-కోస్టర్ వంటి వేగ నిరోధకాలను అడ్డంకుల వంటివి ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో టి టి డి జె ఈ ఓ వీరబ్రహ్మం, ముఖ్య నిఘా భద్రతాధికారి నరసింహ కిశోర్, చీఫ్ ఇంజనీర్ నాగేశ్వరరావు, ట్రాన్స్‌పోర్ట్ జీ ఎం శేషారెడ్డి, అటవీ అధికారి శ్రీనివాసులు, ఎస్టేట్స్ స్పెషల్ ఆఫీసర్ మల్లిఖార్జున, ఎస్ పీ సి హెచ్ సి డైరెక్టర్ డాక్టర్ శ్రీనాథ్ రెడ్డి, బర్డ్‌ఇన్‌ఛార్జ్ డాక్టర్ కిషోర్, స్విమ్స్ ప్రతినిధి డాక్టర్ రామ్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ శ్రీహరి, జిల్లా రవాణా శాఖాధికారి సీతారామి రెడ్డి, జిల్లా ప్రజా రవాణా అధికారి జితేందర్‌నాథ్ రెడ్డి, తిరుమల అదనపు ఎస్ పీ మునిరామయ్య, తిరుమల ట్రాఫిక్ డీఎస్పీ కొండయ్య, వీజీవో మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

మూడో రోజూ కడపలో జగన్ - పలు అభివృద్ధి పనులకు శ్రీకారం

కడప, జులై 10: కడప నగరంలో రూ.871.77కోట్ల అభివృద్ధి పనులకు రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సోమవారం శంకుస్థాపన చేయనున్నారు. అందులో రూ.1.37 కోట్లతో పూర్తయిన రాజీవ్ పార్కు అభివృద్ధి పనులను, రూ. 5.61కోట్లతో పూర్తయిన రాజీవ్ మార్ అభివృద్ధి పనులను ప్రారంభించి కడప ప్రజలకు అంకితం చేయబోతున్నారు. అలాగే రూ.15కోట్లతో రెజూవనేషన్ ఆఫ్ పుట్లంపల్లె లేక్(అమృత్ 2.0),పాత మున్సిపల్ కార్యాలయ ఆవరణంలో రూ.31.17కోట్లతో నిర్మించనున్న కడప నగరపాలక సంస్థ నూతన కార్యాలయ భవనానికి శంకుస్థాపన చేయనున్నారు.

రూ.106.44కోట్లతో కడప కార్పొరేషన్ బలహీనవర్గాల హౌసింగ్ కాలనీలకు నీటిసరఫరా మరియు సీవర్ నెట్‌వర్క్ ఏర్పాటు చేసేందుకు, రూ.20కోట్లతో బుగ్గవంకపై రెండు నూతన వంతెనల నిర్మాణానికి, రూ.50.22కోట్లతో కడపలో సీవరేజ్, సెపెటడ్ మేనేజ్‌మెంట్‌కు, బ్రహ్మంసాగర్ నుంచి కడప కార్పొరేషన్‌కు నీటి సరఫరా చేసేందుకు అమృత్ 2.0 కింద రూ.572.76కోట్లతో రూపొందించిన ప్రాజెక్టుకు, రూ.69.20కోట్లతో మేజర్ స్ట్రామ్ వాటర్ డ్రైనేజీ సిస్టమ్‌కు శంకుస్థాపన చేయనున్నారు

కర్ణాటకలోని హంపిలో మూడో జీ20 కల్చర్ వర్కింగ్ గ్రూప్ (సి డబ్ల్యూజి) సాంస్కృతిక సదస్సు ప్రారంభోత్సవం

న్యూఢిల్లీ, జులై 10:కర్ణాటకలోని హంపిలో ఆదివారం మొదలైన మూడో జీ20 సాంస్కృతిక వర్కింగ్ గ్రూప్ (సీడబ్ల్యూజీ) ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సమావేశంలో కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాలు, బొగ్గు, గనుల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి ప్రసంగించారు.

' నాలుగు ప్రాధాన్యతలను గుర్తించడం, చర్చించడం నుండి కార్యాచరణ ఆధారిత సిఫార్సులపై ఏకాభిప్రాయాన్ని కోరడం వరకు మనం పురోగతి సాధించాము, ఇది విధాన రూపకల్పనలో సంస్కృతిని కేంద్ర బిందువుగా ఉంచడంలో ఒక ముఖ్యమైన దశ' అని ప్రహ్లాద్ జోషి తమ ప్రసంగం లో అన్నారు.

4 ప్రాధాన్యతా రంగాలు: సాంస్కృతిక సంపద పరిరక్షణ- పునరుద్ధరణ; సుస్థిర భవిష్యత్తు కోసం జీవన వారసత్వాన్ని ఉపయోగించు కోవడం; సాంస్కృతిక, సృజనాత్మక పరిశ్రమలు , సృజనాత్మక ఆర్థిక వ్యవస్థను ప్రోత్సహించడం; సంస్కృతి పరిరక్షణ , ప్రోత్సాహం కోసం డిజిటల్ టెక్నాలజీలను ఉపయోగించడం.

తాము కేవలం సమావేశానికి మాత్రమే హాజరుకావడం లేదని, ప్రపంచ సాంస్కృతిక మార్పులో చురుగ్గా పాల్గొంటున్నామని చెప్పారు.

శ్రీ ప్రహ్లాద్ జోషి మాట్లాడుతూ, "సమ్మిళిత, సుస్థిర భవిష్యత్తు దార్శనికతలో మూలస్తంభాలుగా ఉన్న నాలుగు ప్రాధాన్యతా రంగాలతో కూడిన మంత్రిత్వ (మినిస్టీరియల్) ప్రకటనపై ఏకాభిప్రాయాన్ని సాధించడానికి నిర్మించడానికి మేము ప్రయత్నిస్తాము" అని అన్నారు.

ఈ నాలుగు ప్రాధాన్యతల గురించి మాట్లాడుతూ, ప్రాధాన్యతలు సాంస్కృతికంగా వైవిధ్యమైన, ఏకీకృతమైన ప్రపంచాన్ని ప్రదర్శిస్తాయని, సాంస్కృతిక వారసత్వం గతానికి మూలస్తంభం , భవిష్యత్తుకు ఒక మార్గం అని ఆయన అన్నారు.

జి 20 సభ్య దేశాల అమూల్యమైన సేవలను వివరిస్తూ, " మినిస్టీరియల్ ప్రకటన ప్రాథమిక ముసాయిదాపై సభ్య దేశాల అంతర్దృష్టులు, వ్యాఖ్యలు , ఫీడ్ బ్యాక్ మన భాగస్వామ్య దార్శనికతను రూపొందించడంలో కీలక పాత్ర పోషించాయి" అని అన్నారు. భిన్నత్వంతో నిండిన ప్రపంచంలో మన భాగస్వామ్య సాంస్కృతిక వారసత్వమే మనందరినీ కట్టిపడేసే ఆధారం అని ఆయన అన్నారు.

సంస్కృతి వారధులను నిర్మిస్తుందని, అవగాహన , సహానుభూతిని పెంపొందిస్తుందని, మన విభేదాలను అధిగమించడానికి , మనం కలసి చేసే భాగస్వామ్య మానవ ప్రయాణాన్ని సుగమం చేయడానికి వీలు కల్పిస్తుందని ఆయన వ్యాఖ్యానించారు.

జీ20 నేతలకు 'అధికారిక ప్రకటన' అప్పగింతతో ముగిసిన 'పట్టణ 20' (యూ20) మేయర్ల సదస్సు

న్యూఢిల్లీ, జులై 10:ఈ నెల 7-8 తేదీల్లో, అహ్మదాబాద్ నగర అధ్యక్షతన గాంధీనగర్‌లో జరిగిన రెండు రోజుల 'పట్టణ 20' మేయర్ల సదస్సు ముగిసింది. జీ20 నేతలకు 'అధికారిక ప్రకటన' అప్పగింతతో ఈ కార్యక్రమం ముగిసింది. ప్రపంచంలోని 105 నగరాలు ఈ ప్రకటనకు ఆమోదం తెలిపాయి. ఇప్పటివరకు జరిగిన యూ20 సదస్సుల్లో, 'అధికారిక ప్రకటన'కు లభించిన అత్యధిక ఆమోదాల సంఖ్య ఇది. గత సదస్సులోని సంఖ్యతో పోలిస్తే, ఇది రెండింతలు కన్నా ఎక్కువ.

యూ20 నగరాలు ఉమ్మడిగా గుర్తించిన ఆరు ప్రాధాన్యతాంశాలపై కార్యాచరణ ఎజెండా రూపొందించారు. పర్యావరణ బాధ్యత గల విధానాలను ప్రోత్సహించడం, పర్యావరణ పునరుద్ధరణ రుణాల మంజూరు వేగవంతం చేయడం, స్థానిక సంస్కృతి ఉ ఆర్థిక వ్యవస్థను ప్రోత్సహించడం, జల భద్రతకు భరోసా, డిజిటల్ పట్టణ భవిష్యత్తును ప్రోత్సహించడం, పట్టణ ప్రణాళిక ఉ పాలన విధానాలను మళ్లీ రూపొందించడం వంటివి ఈ ప్రాధాన్యతాంశాల్లో ఉన్నాయి.

జీ20 నేపథ్యాంశమైన "వసుధైక కుటుంబం" లేదా "ఒక భూమి, ఒక కుటుంబం, ఒక భవిష్యత్తు'' నేపథ్యాంశాన్ని బలపరిచేలా 'అధికారిక ప్రకటన' రూపొందించారు.

భారత గృహ నిర్మాణం ఉ పట్టణ వ్యవహారాల మంత్రి శ్రీ హర్‌దీప్ సింగ్ పురి ఈ సందర్భంగా మాట్లాడారు. "సుస్థిరత, కలుపుగోలు అభివృద్ధి, వాతావరణ స్థితిస్థాపకతకు సంబంధించిన ప్రపంచ లక్ష్యాలను సాధించడంలో నగరాలు కేంద్రంగా ఉంటాయి" అని చెప్పారు. పట్టణ నియోజకవర్గం శక్తి, ప్రపంచ అభివృద్ధి సవాళ్లపై తన అభిప్రాయాలను కేంద్ర మంత్రి పంచుకున్నారు. సుస్థిర భవిష్యత్తు కోసం నగరాలు దృష్టి సారించాల్సిన తొమ్మిది రంగాల గురించి వివరించారు:

సుస్థిర. సుసంపన్నమైన భవిష్యత్తును రూపొందించడంలో నగరాల పాత్ర గురించి జీ20 షెర్పా శ్రీ అమితాబ్ కాంత్ మాట్లాడారు. ప్రపంచంలోని మూడింట ఒక వంతు మంది ప్రజలు మాంద్యం, భౌగోళిక రాజకీయ సమస్యలు, వాతావరణ మార్పుల ప్రభావాలను ఎదుర్కొంటున్న నేపథ్యంలో, ప్రస్తుత సదస్సు ప్రాముఖ్యత గురించి ఆయన ప్రధానంగా వివరించారు.

యూ20 కింద చేసిన ప్రయత్నాలను మెచ్చుకున్నారు. భవిష్యత్ నగరాలకు తగిన మౌలిక సదుపాయాల కల్పన కోసం రుణాలు, పట్టణాల్లో వివిధ సమస్యలను పరిష్కరించడానికి మెరుగైన పట్టణ ప్రణాళిక ఉండాల్సిన అవసరం గురించి స్పష్టం చేశారు.

'అధికారిక ప్రకటన' అప్పగింత కార్యక్రమంలో యూ20 కన్వీనర్లు, నీ40 నగరాలు, యూనీఎల్‌జీ పాల్గొన్నారు. ప్రతినిధుల హర్షధ్వానాల మధ్య, శ్రీ హర్‌దీప్ సింగ్ పురి, శ్రీ అమితాబ్ కాంత్‌కు 'అధికారిక ప్రకటన'ను అహ్మదాబాద్ మేయర్ అందజేశారు.

భారత గృహ నిర్మాణం ఉ పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, జాతీయ పట్టణ వ్యవహారాల సంస్థ (ఎన్ఐయూఏ), యూ20 సాంకేతికత సచివాలయం కలిసి ఈ సదస్సును నిర్వహించాయి. జీ20 దేశాల్లోని వివిధ నగరాల నాయకులు ఈ వేదిక ద్వారా ఒకచోట కలుసుకున్నారు. ఈ సదస్సులో వివిధ అంశాలపై అనేక కార్యక్రమాలు నిర్వహించారు. పర్యావరణ పునరుద్ధరణ రుణాల వంటి పట్టణ సమస్యలపై నగర మేయర్లు, ప్రతినిధులు చర్చించారు.

ప్రస్తుత యూ20 సదస్సు, 50కి పైగా కథనాలు, 6 విస్తృత పరిశోధన పత్రాలు, ఆరు ప్రాధాన్యత రంగాలపై ఆరు శ్వేత పత్రాలు, ఆరు యూ20 బులెటిన్లను విడుదల చేసి రికార్డు సృష్టించింది. 2070 నాటికి నికర సున్నా ఉద్గారాలను సాధించాలన్న లక్ష్యాన్ని నిర్దేశించుకున్న అహ్మదాబాద్ నగర పర్యావరణ కార్యాచరణ ప్రణాళికపై సంక్షిప్త వివరాలు సహా చాలా సాంకేతిక పత్రాలను కూడా ఈ సదస్సులో విడుదల చేశారు.

ఈ యూ20 సదస్సు భారీ విజయాన్ని సాధించిందని, గత సదస్సుల కంటే చాలా అంశాల్లో ముందుందని నగర మేయర్లు, ప్రతినిధులు, ఉన్నతాధికారులు, విజ్ఞాన భాగస్వాములు ఏకగ్రీవంగా అంగీకరించారు.

నమామి గంగే వెబినార్ సిరీస్ 'ఇగ్నైటింగ్ యంగ్ మైండ్స్: రిజువెనేటింగ్ రివర్స్' ప్రపంచవ్యాప్త మవుతోంది

న్యూఢిల్లీ, జులై 10:నేషనల్ మిషన్ ఫర్ క్లీన్ గంగా (ఎన్ఎంసిజి) వెబ్‌నార్ సిరీస్ 'ఇగ్నైటింగ్ యంగ్ మైండ్స్: రిజువెనేటింగ్ రివర్స్'ను గ్లోబల్ గా తీసుకుంది. వెబ్‌నార్ సిరీస్ 13వ ఎడిషన్ ఇప్పుడు 'ఇగ్నైటింగ్ యంగ్ మైండ్స్: ఎ గ్లోబల్ క్యాంపెయిన్' పేరుతో 8 జూలై 2023న 'యంగ్ వాటర్ సస్టైనర్స్ టు బిల్డ్ టుమారోస్ గ్లోబల్ సస్టైనబిలిటీ లీడర్స్ అనే థీమ్‌తో ఎపిఏసి న్యూస్ నెట్‌వర్క్ సహకారంతో వర్చువల్‌గా నిర్వహించబడింది. ఈ ప్రత్యేక సెషన్‌లో వర్షపు నీటి సంరక్షణ తక్షణ అవసరం, విశ్వవిద్యాలయాల సహకారం మరియు స్థిరమైన నీటి నిర్వహణ మరియు నదుల పునరుజ్జీవనాన్ని నిర్ధారించడానికి కమ్యూనిటీ ఎంగేజ్‌మెంట్ గురించి చర్చించబడ్డాయి.

వెబ్‌నార్‌కు ఎన్ఎంసిజి డైరెక్టర్ జనరల్ శ్రీ జి. అశోక్ కుమార్ అధ్యక్షత వహించారు. ప్యానలిస్ట్‌లలో ఐఈఎస్ యూనివర్సిటీ ఛాన్సలర్ శ్రీ.బి.ఎన్.యాదవ్, మణిపాల్ అకాడమీ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ వైస్ ఛాన్సలర్ డాక్టర్. నారాయణ షెనాయ్ ఎస్, వరల్డ్ యూనివర్సిటీ ఆఫ్ డిజైన్ ప్రొఫెసర్ మరియు డీన్ అకాడెమిక్స్ డాక్టకర్. నీనా సింగ్ జుట్షి మరియు బహ్రెయిన్‌కు అరేబియన్ గల్ఫ్ విశ్వవిద్యాలయానికి చెందిన ఇ-లెర్నింగ్ నిపుణుడు శ్రీ.అర్పన్ స్టీఫెన్ ఉన్నారు.

ఎన్ఎంసిజి డిజి ప్రధానోపన్యాసం చేస్తూ నీటి సంరక్షణ మరియు నదుల పునరుజ్జీవనంలో తీవ్ర ప్రయత్నాల కీలక అవసరాన్ని వివరించారు.ప్రజల భాగస్వామ్యం యొక్క ఆవశ్యకత గురించి ఆయన ప్రసంగించారు, సమిష్టి ఉద్యమం మరియు నీటి వనరులకు సుస్థిరత నిర్ధారించడానికి పౌరుల బాధ్యత కోసం పిలుపునిచ్చారు. దేశం వర్షపాతంలోని ప్రాదేశిక మరియు తాత్కాలిక వైవిధ్యాన్ని ఉపయోగించుకోవడానికి నీటి వనరుల సమర్థవంతమైన నిర్వహణను ఆయన నొక్కి చెప్పారు. "నమామి గంగే పరిధి గంగా నది మరియు దాని ఉపనదుల వరకు విస్తరించి ఉంది మరియు గంగా బేసిన్‌లో చేసిన పనుల ప్రభావం నీటి నాణ్యత మరియు జీవవైవిధ్యంలో గణనీయమైన మెరుగుదల రూపంలో వ్యక్తమవుతుంది, గంగా డాల్ఫిన్లు, ఓటర్స్ వంటి జల జాతులు ఎక్కువగా కనిపించడం ద్వారా ఉదహరించబడింది" అని తెలిపారు. అలాగే ''యునైటెడ్ నేషన్స్ ఎన్ఎంసిజి ప్రయత్నాలను గుర్తించడం నీటి సంరక్షణ పట్ల దాని ప్రత్యేక స్థానం మరియు నిబద్ధతను మరింత బలవరుస్తుంది. అంతర్జాతీయ వాటాదారుల నుండి లభించిన సానుకూల గుర్తింపు నమామి గంగే ప్రభావాన్ని నొక్కి చెబుతుంది. కుంభమేళా 2019లో 20 కోట్ల మందికి పైగా ప్రజలు పాల్గొనడం, ఊహించిన దానికంటే చాలా ఎక్కువగా దేశంలో నదుల పునరుజ్జీవన ప్రయత్నాలలో పెరుగుతున్న అవగాహన మరియు నిమగ్నతను సూచిస్తుంది" అని తెలిపారు.

నీటి కొరతను ఎదుర్కోవడానికి 5 'ఆర్'లు అంటే రెడ్యూస్,రీయూజ్, రీసైకిల్, రీఛార్జ్ మరియు రెస్పెక్ట్ ప్రాముఖ్యత ముఖ్యమైనవని, ముఖ్యంగా వ్యవసాయ రంగానికి, నీటి వినియోగ సామర్థ్యం ప్రాథమిక ఆందోళనగా ఉందని ఆయన అన్నారు. రైతులు భూగర్భ జలాలను అధికంగా ఉపయోగించడాన్ని తెలిపారు. ఇది పంపింగ్ కోసం గణనీయమైన కరెంట్‌ను ఉపయోగించడమే కాకుండా మరింత సమర్థవంతమైన నీటిపారుదల పద్ధతులను కూడా డిమాండ్ చేస్తుంది. కూరగాయలు, పండ్లు మరియు మొక్కలను కడగడానికి ఆర్ఓ సిస్టమ్‌ల నుండి తిరస్కరించబడిన నీటిని ఉపయోగించడం వంటి నీటి పునర్వినియోగాన్ని ప్రోత్సహించడం, జీవితంలోని అన్ని అంశాలలో నీటిని పొదుపుగా చేర్చాలని ఆయన అన్నారు. అదనంగా మురుగునీటి శుద్ధి కర్మాగారాల (ఎస్‌టిపిలు) నుండి శుద్ధి చేయబడిన నీటిని నీటిపారుదల మరియు ఇతర ప్రయోజనాల కోసం ఉపయోగించవచ్చు. తద్వారా ఇతర వనరుల నుండి నీటిని తీయడాన్ని తగ్గించవచ్చు. నీటి వృత్తాకార ఆర్థిక వ్యవస్థను అవలంబించడం ద్వారా నీటిని ఇకపై విస్మరించకుండా తిరిగి పునరుద్ధరించడం మరియు తిరిగి ఉపయోగించడం ద్వారా ప్రపంచం స్థిరమైన నీటి నిర్వహణను సాధించగలదని ఆయన పేర్కొన్నారు.

యువ తరాలకు అవగాహన కల్పించడం, విద్యార్థుల్లో అవగాహన పెంపొందించడం, సుస్థిర నీటి వినియోగ పద్ధతులను ప్రోత్సహించేందుకు బాధ్యతాయుత భావాన్ని పెంపొందించడంపై ఆయన దృష్టి సారించారు. సురక్షితమైన మురుగునీటిని తరలించే సాంకేతిక అంశాలపై దృష్టి సారించి మురుగు నీటిని పునర్వినియోగపరచడం యొక్క ప్రాముఖ్యతను కూడా ఆయన హైలైట్ చేశారు. "మురుగునీటిని సరికాని పారవేయడం వల్ల మంచినీటి వనరులు కలుషితమై, ప్రజారోగ్యానికి ముప్పు వాటిల్లుతుంది. ఎన్ఎంసిజి నిర్మల్ జల్ కేంద్రాల ఏర్పాటు ద్వారా మురుగునీటిని శుద్ధి చేసే ప్రక్రియలో చురుకుగా పాల్గొంటుంది. మురుగునీటిని సురక్షితమైన తరలింపు మరియు త్రాగడానికి యోగ్యం కాని ప్రయోజనాల కోసం వినియోగిస్తుంది" అని ఆయన చెప్పారు.

ఎన్ఎంజిసి డిజి వర్షపు నీటిని సంరక్షించవలసిన అవసరాన్ని నొక్కిచెప్పారు. వర్షపు నీటిని వికేంద్రీకరించిన నిల్వను ప్రోత్సహించే ''క్యాచ్ ది రెయిన్'' ప్రచారాన్ని చర్చించారు. ఈ ప్రచారం కమ్యూనిటీలను వారి ప్రాంతాలలో వర్షపు నీటిని సేకరించాలని నీటి మట్ట స్థాయిలను పెంచడంలో మరియు శక్తితో కూడిన నీటి పంపింగ్‌లో తగ్గింపులో దోహదపడాలని కోరారు. ''వేసవి కాలంలో నీటిని సంరక్షించడంలో వర్షపు నీటిని సంరక్షించడం కీలకం". అంతేకాకుండా విద్యార్థులకు వర్షపు నీటి సంరక్షణ యొక్క ప్రాముఖ్యతను ఆయన గుర్తించారు. ఎందుకంటే ఇది రాబోయే తరాల భవిష్యత్తును ప్రత్యక్షంగా ప్రభావితం చేస్తుంది. ''విద్యార్థులలో ఈ జ్ఞానాన్ని పెంపొందించడం, బాధ్యతాయుతమైన భావాన్ని పెంపొందించడం మరియు నీటి వినియోగ పద్ధతులను జాగ్రత్తగా ప్రోత్సహించడం అత్యవసరం" అని ఆయన అన్నారు.

విశ్వవిద్యాలయాలు ముఖ్యమైన పాత్రను ఆయన గుర్తించారు. నదుల పరిరక్షణ మరియు పునరుజ్జీవనంలో ఒక నాటకం మరియు నదుల పునరుజ్జీవనంలో చురుకుగా మద్దతు ఇవ్వాలని మరియు సహకరించాలని విశ్వవిద్యాలయాలను కోరారు.

ఐఈఎస్ విశ్వవిద్యాలయ ఛాన్సలర్ శ్రీ.బి.ఎన్ యాదవ్ దేశ జీవనాధారంగా గంగా నది పాత్ర గురించి మరియు నీటి వనరుల యొక్క సరైన ఉపయోగం మరియు పరిరక్షణను ప్రోత్సహించడానికి విశ్వవిద్యాలయ ప్రదేశాలలో అవగాహన ప్రచారాల అవసరాన్ని ప్రోత్సహించారు.

స్వచ్ఛమైన నీటి ఆవశ్యకతను పరిష్కరించడంలో జల్ జీవన్ మిషన్‌ను ఒక గొప్ప చొరవగా గుర్తించినందుకు ఆయన ప్రశంసించారు. అలాగే భారత ప్రభుత్వం ప్రారంభించిన ఉన్నత్ భారత్ అభియాన్‌ను ఆయన హైలైట్ చేశారు. ఇందులో సమాజ అభివృద్ధి కోసం సమీపంలోని 10 గ్రామాలను దత్తత తీసుకోవాలి. శ్రీ యాదవ్ ఈ కార్యక్రమాలకు మద్దతు ఇవ్వడానికి తన ఉత్సాహాన్ని మరియు సంసిద్ధతను వ్యక్తం చేశారు, నీటిని ప్రాథమిక అవసరంగా గుర్తించి, స్వచ్ఛమైన నీటిని పొందేందుకు అవసరమైన గణనీయమైన వ్యయాన్ని నొక్కి చెప్పారు. నదులను పునరుజ్జీవింపజేయడం మరియు కాలుష్యాన్ని నిర్మూలించడం కోసం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రచారాన్ని అమలు చేయడంలో మరియు అవగాహన పెంచడంలో నేషనల్ మిషన్ ఫర్ క్లీన్ గంగా (ఎన్ఎంసిజి) కృషిని ఆయన ప్రశంసించారు.

నీటి సంరక్షణ మరియు నదుల సంరక్షణ ఆవశ్యకతను డాక్టర్ నారాయణ షెనాయ్ ఎన్ ఎత్తిచూపారు. గణాంకాలను ఉటంకిస్తూ భారతదేశం అధిక నదుల సాంద్రతతో ఆశీర్వదించబడిందని మరియు సమృద్ధిగా వర్షపాతం పొందుతుందని ఆయన పేర్కొన్నారు. దేశంలోని 11 రాష్ట్రాల గుండా గంగా నది ప్రవహిస్తోందని. 30 శాతం జనాభా, 40 శాతం వ్యవసాయ భూమిని ఇది కవర్ చేస్తుందని డాక్టర్ షెనాయ్ తెలిపారు. ''మణిపాల్ అకాడమీ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ నది పునరుజ్జీవన ప్రయత్నాలలో చురుకుగా నిమగ్నమై ఉంది, స్వర్ణ ఆరాధన ప్రాజెక్ట్ వంటి కార్యక్రమాలను ప్రారంభించింది, ఇందులో నదిని సజీవ సహజ వనరుగా చూస్తుంది, ఇది యువ తరానికి సంపూర్ణ దృక్పథాన్ని ఇస్తుంది" అని డాక్టర్ షెనాయ్ పేర్కొన్నారు. అలాగే "చిన్న దశలు కూడా నీటి వనరులను రక్షించడానికి మరియు స్థిరమైన భవిష్యత్తును నిర్ధారించడానికి పెద్ద కారణానికి దోహదం చేయడం ద్వారా గణనీయమైన ప్రభావాన్ని సృష్టించగలవు.'' అని అభిప్రాయపడ్డారు.

యూనివర్శిటీస్ కనెక్ట్ ప్రోగ్రామ్‌లో ఎన్ఎంసిజితో యూనివర్శిటీ సహకారం గురించి డాక్టర్ నీనా సింగ్ జుట్షి చర్చించారు. వాతావరణ మార్పు యొక్క ప్రపంచ సవాలు మరియు సమాజంపై దాని తక్షణ ప్రభావాన్ని ప్రస్తావిస్తూ ఒక జీవనాధారంగా నీటి యొక్క ప్రాముఖ్యతను మరియు ఈ సవాలును సమర్థవంతంగా ఎదుర్కోవడంలో యువత నిమగ్నమవ్వాల్సిన తక్షణ అవసరాన్ని దా. జుట్షి నొక్కి చెప్పారు. స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ అండ్ ప్లానింగ్ క్యాంపస్ పరిరక్షణ ప్రయత్నాలపై దృష్టి సారించడంతో యూనివర్శిటీ పాఠ్యాంశాల్లో నీటి సంరక్షణ సూత్రాలను ఏకీకృతం చేయడం ఈ సహకారం లక్ష్యం అని ఆమె చెప్పారు. స్కూల్ ఆఫ్ కమ్యూనికేషన్ ప్రభావవంతమైన వీడియోల ద్వారా అవగాహన పెంచాలని చూస్తోందని, అయితే స్కూల్ ఆఫ్ ఫ్యాషన్ స్థిరమైన పద్ధతులకు ప్రాధాన్యత ఇస్తోందని ఆమె అన్నారు. స్కూల్ ఆఫ్ పెర్ఫార్మింగ్ ఆర్ట్స్ నీటి సంరక్షణను ప్రోత్సహించే ప్రదర్శనల ద్వారా విద్యార్థులను ప్రేరేపించడం లక్ష్యంగా పెట్టుకుందని ఆమె పేర్కొన్నారు. విభాగాల్లో పాఠ్యప్రణాళిక రూపకల్పన నీటికి సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని ఆమె అన్నారు మరియు క్లిష్టమైన నీటి సమస్యను పరిష్కరించడానికి సాంకేతికత మరియు ఏఐ ప్రాముఖ్యతను నొక్కి చెప్పడం ద్వారా తన ప్రసంగాన్ని ముగించారు.

సంగారెడ్డి నూతన మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకారం..!

సంగారెడ్డి జులై 10 (నేటి నిజం ప్రతినిధి) సోమవారము నాడు తెలంగాణ రాష్ట్ర చేనేత అభివృద్ధి కమిటీ చైర్మన్ చింతా ప్రభాకర్ అధ్యక్షతన సంగారెడ్డి పట్టణ శివారులోని గోకుల్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో సంగారెడ్డి నూతన మార్కెట్ కమిటీ చైర్మన్ గా చిద్రుప్ప ప్రభుగౌడ్ , వైస్ చైర్మన్ గా ఖాజా ఖాన్ , మార్కెట్ కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారం చేశారు.

ఈ కార్యక్రమంలో మంత్రి హరీష్ రావు , ఎంపీలు కొత్త ప్రభాకర్ రెడ్డి, బిబి పాటిల్ జిల్లా ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు .

అనంతరం నూతన మార్కెట్ కమిటీ పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి హరీష్ రావు.

చేనేతల జోలికి వస్తే ఊరుకునేది లేదు..టీడీపీ ఎమ్మెల్సీ అనురాధ

అమరావతి, జులై 10:చేనేతల జోలికి వస్తే తెలుగుదేశం పార్టీ చూస్తే ఊరుకోదని టీడీపీ ఎమ్మెల్సీ అనురాధ అన్నారు. ధర్మవరం చేనేత వ్యాపారులను టీడీపీ ఎమ్మెల్సీ అనురాధ పరామర్శించారు. మాజీ మంత్రి పరిటాల సునీతతో కలిసి అనురాధ ధర్మవరం చేరుకున్నారు. అలాగే ఆమె వెంట మాజీ ఎంపీ నిమ్మల కిష్టప్ప, మాజీ ఎమ్మెల్యే కందికుంట ప్రసాద్ ఉన్నారు. వ్యాపారులు చేపట్టిన బంద్‌కు అనురాధ మద్దతు తెలిపారు.

ఈసందర్భంగా ఆమె మాటాడుతూ దాడికి గురైన వ్యాపారులను ఇంటికి పిలుచుకొని పరామర్శిస్తావా అన్నారు. ఎమ్మెల్యే కేతిరెడ్డికి చేనేత వ్యాపారులు అంటే చిన్నచూపు అన్నారు. ఆయనకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే విజయవాడకు వెళ్లి ఆందోళన చేసేవారన్నారు. పరిటాల శ్రీరామ్ సమయానికి ఇక్కడ లేరని, అమెరికాలో ఉన్నారన్నారు. ఆయన సంఘటన జరిగినప్పటి నుంచి తమతో మాట్లాడుతూనే ఉన్నారన్నారు. పరిటాల శ్రీరామ్ ఉండి ఉంటే ఇక్కడ స్పందన వేరేగా ఉండేదన్నారు. ధర్మవరంకు జోలె పట్టుకుని వచ్చి ఓట్లు అడిగావు? మర్చిపోయావా కేతిరెడ్డి అని ప్రశ్నించారు. ఈరోజు గుర్రాల కోట కట్టుకుని.. చేనేతలను అవమానిస్తున్నావన్నారు. టీడీపీ స్పందించిన తరువాతే విజయవాడలో దాడి చేసిన అవినాష్ ను అరెస్టు చేశారన్నారు.

మా డబ్బులు ఇప్పించండి- కలెక్టరేట్ ఎదుట చిట్ ఫండ్ బాధితుల ఆందోళన

నిజామాబాద్, జులై 10:: (ప్రభ న్యూస్) : రూపాయి రూపాయి కూడబెట్టి ఎంతో కష్టపడి జమ చేసిన డబ్బులను మధ్య తరగతి కుటుంబాలు గంపెడు ఆశతో పిల్లల భవిష్యత్తు కోసం.. గృహ నిర్మాణం కోసం ఏదైనా.. ఇతర ఆర్థిక అవసరాల నిమిత్తం చీటీల రూపంలో డబ్బులు జమ చేస్తే వారికి చుక్కెదురైంది సామాన్య, మధ్యతరగతి కుటుంబాల అవసరాలను ఆసరాగా చేసుకుని ఏదో ఒకచోట చిట్ ఫండ్ నిర్వాహకులు తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నా ప్రభుత్వ పరంగా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు.. కనకదుర్గ చిట్ ఫండ్ బాధితులు పదుల నుంచి వందల సంఖ్యలో తమ డబ్బులు తమకు ఇప్పించాలంటూ ఆందోళన బాట పట్టారు. సదరు బాధితులు కనకదుర్గ చిట్ ఫండ్ లో చీటీ వేసిన కాలం పరిమితి పూర్తయి సంవత్సరం గడుస్తున్నప్పటికీ సంబంధించిన డబ్బులు ఇవ్వడంలో రేపు-మాపూ.. అంటూ మాట దాటవేస్తూ.. డబ్బులు ఇవ్వడం లేదంటూ బాధితులు ఆరోపిస్తున్నారు.

సోమవారం నిజామాబాద్ నగరంలోని కలెక్టరేట్ కార్యాలయానికి కనకదుర్గ చిట్ ఫండ్ బాధితులు అధిక సంఖ్యలో తరలివచ్చి చెల్లని చెక్కులతో నిరసన వ్యక్తం చేశారు. ప్రజావాణిలో బాధితులు తమ గోడును వెల్లబుచ్చుకున్నారు. కష్టపడి దాచుకున్న డబ్బులను కనకదుర్గ చిట్ ఫండ్ యాజమాన్యం డబ్బులు ఇవ్వకపోవడంతో బాధితులు గగ్గోలు పెడుతున్నారు. అదేవిధంగా కొందరికి చిట్ ఫండ్ నిర్వాహకులు చెల్లని చెక్కులు ఇస్తున్నారు. 12 నెలలుగా తమ డబ్బులు తమకు ఇవ్వాలంటూ చిట్ ఫండ్ కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేసినా ఎవరూ పట్టించుకోకపోవడంపై బాధితులు వేల్పుల రమ్య లీల (నిజామాబాద్) రూ. 4లక్షలు, సురేష్ (3 లక్షలు), పాశం కృష్ణ రెడ్డి (8 లక్షలు) ఆగ్రహం వ్యక్తం చేశారు.

పది కోట్ల రూపాయలతో పటాన్చెరువులో అభివృద్ధి పనులు ప్రారంభించిన ఆర్థిక మంత్రి టి. హరీష్ రావు

సంగారెడ్డి జులై 10 (నేటి నిజం ప్రతినిధి) పటాన్ చెరువు నియోజకవర్గం అభివృద్ధిలో భాగంగా సోమవారం ఫ్రీడమ్ పార్కు, జిహెచ్ఎంసి వార్డు కార్యాలయం, డిసిసి బ్యాంక్, ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లను ఆర్థిక శాఖ మాత్యులు ం. హరీష్ రావు ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆర్థిక మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ,ఈరోజు దాదాపు 10 కోట్ల రూపాయలు అభివృద్ధి పనులను ప్రారంభించుకుంన్నామన్నారు .

పటాన్చెరువు నియోజకవర్గం ప్రతి కార్యక్రమంలోనూ ముందుంటుందన్నారు. ఫ్రీడమ్ పార్కును మూడు కోట్ల 26లక్షల రూపాయలుతో ప్రారంభించామన్నారు.

ఉమ్మడి మెదక్ జిల్లా బ్రాంచ్ ఎన్నో కొత్త కొత్త బ్రాంచ్ లతో వ్యాపారము అభివృద్ధి చేసుకుంటూ ముందుకు వెళుతుంది.

పటాన్చెరు డి సీసీబీ బ్యాంకు ఒక కోటి 25 లక్షలు తో అధునాతన వసతులతో కూడినటువంటి పక్కా భవనాన్ని ఈరోజు ప్రారంభించుకున్నాము.

ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ను గుర్తు చేసుకున్నప్పుడు ముందుగా మనం, గతంలో ఆర్ అండ్ బి మంత్రిగా ఉన్న తుమ్మల నాగేశ్వరావు గారిని గుర్తు చేసుకోవాలి.

భూపాల్ రెడ్డి గారు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు, నేను నేను భూపాల్ రెడ్డి ఇద్దరం పోయి పటాన్చెరులో పాడుబడ్డ బూత్ బంగ్లా లెక్కున్న భవనాన్ని, కొత్త ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ కావాలని అడగగానే నాలుగు సూట్లతో ఈరోజు ప్రారంభించుకున్న ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ను ఆ రోజుల్లో ఆర్ అండ్ బి మంత్రిగా ఉన్న తుమ్మల నాగేశ్వరావు మనకు అందించారు అభినందనలు తెలియజేసుకుంటున్నాను.

అంతేకాకుండా ఈరోజు జిహెచ్ ఎంసి పరిధి పటాన్చెర వార్డ్ కార్యాలయానికి భూమి పూజ చేశారు, ఇది నాలుగు అంతస్తులు భవనమని ఇందులోనే మహిళలకు మహిళ భవనం కూడా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

మన ముఖ్యమంత్రి గారు వరాలు కురిపించి వెళ్ళారని తెలిపారు. పటాన్చెరువుకు,

ఆర్డీవో కార్యాలయంను రిజిస్ట్రేషన్ ఆఫీసును మంజూరు చేశారని తెలిపారు. బొల్లారం అమిన్పూర్ తెల్లాపూర్ మూడు కొత్త మున్సిపాలిటీలను, అమిన్పూర్ గుమ్మడిదల రెండు కొత్త మండలాలను అందించారని తెలిపారు.

పటాన్చెరు ప్రాంతంలో కలుషిత నీటి తో, త్రాగు నీటితో ఇబ్బంది పడుతున్న ఈ ప్రాంతానికి స్వచ్ఛమైన శుద్ధి చేసిన త్రాగునీరును ప్రతిరోజు అందించి ప్రజల త్రాగునీటి కష్టాలను, బి.ఆర్.ఎస్ ప్రభుత్వం తీర్చిందని తెలిపారు.

బీరంగూడ కిష్టాపూర్ రోడ్డు 75 కోట్ల రూపాయలతో అభివృద్ధి పరుచుకుంన్నామని, పటాన్చెరువు మండలానికి మార్కెట్ యార్డ్ ని కూడా తెచ్చుకున్నామని గుర్తు చేశారు.

త్వరలోనే రాయసముద్రం చెరువును కూడా అభివృద్ధి పంచుకుందామని తెలిపారు

ముఖ్యమంత్రి గారు చెప్పినట్టు ఐటీ సేవలు విస్తరణ కూడా పటాన్చెరు నియోజకవర్గం వరకు పొడిగిస్తామని తెలిపారు

గతంలో పోలిటేడ్ ఇండస్ట్రీస్ వస్తే, నేడు ఎల్ఈడి పార్కు, ఐటీ సర్వీస్, నాన్ పోల్యూటెట్ ఇండస్ట్రీతెచ్చామని తెలిపారు.

పటాన్చెరువు కి మెడికల్ డివైస్ పార్క్ వస్తే వేలది మంది యువతకు ఉద్యోగ అవకాశాలు దొరుకుతాయని అన్నారు

కొంతమంది ఎన్నికలు రాగానే అధ్యక్షులు మారుస్తున్నారు. అధ్యక్షులను మార్చిన ఎన్ని జిమ్మిక్కులు చేసినా ప్రతిపక్షాలకు మిగిలేది పరాభవమే నని రాబోయే పోయేది బి ఆర్ఎస్ ప్రభుత్వమేనని అన్నారు.

బి ఆర్ ఎస్ కు ప్రభంజనమే ప్రభంజనమని అన్నారు.

ప్రతిపక్షాలు ఎన్ని చీప్ ట్రిక్స్ ప్లే చేసిన హేట్రిక్ మాత్రం కేసీఆర్ దే నని అన్నారు.

ప్రజలు విజ్ఞులని తమకు జరిగిన మేలుని మర్చిపోరని అన్నారు.

60 ఏళ్లలో జరగని పనులు ఆరెళ్ళల్లో చేసి చూపిన ఘనత కేసీఆర్ ది, బి ఆర్ ఎస్ దేనని అన్నారు.

పటాన్చెరువు కు 2500 పడకల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ని మంజూరు చేశారు.

సంగారెడ్డికి మెడికల్ కాలేజీ ఇచ్చిన ఘనత మన సీఎం కే దక్కింది. తెలంగాణ రాష్ట్రంలో పేదలకు అద్భుతమైన వైద్యం అందుబాటులోకి వచ్చిందని తెలిపారు.

బి జె పి ప్రభుత్వం దక్షిణ భారతదేశం మీద, తెలంగాణ మీద తీవ్రమైన వివక్ష చూపుతుందని అన్నారు. కేటాయింపుల్లోను, నిధుల విడుదల లోను, తీవ్రమైన అన్యాయం చేస్తున్నారని తెలిపారు.

తెలంగాణ అభివృద్ధి కోసం ఒక జాతీయ ప్రాజెక్ట్ ను కూడా కేంద్ర ప్రభుత్వం ఇచ్చింది లేదని అన్నారు.

ఐటిఐఆర్ ప్రాజెక్టును కూడా మనది మనకు ఇచ్చింది కూడా లేదు. ఐటిఐఆర్ ను రద్దుచేసి, ఏడు మండలాలను ఆంధ్రలో కలిపారని అన్నారు. లోయర్ సిలేయర్ ను తీసేసారని గుర్తు చేశారు.

కేంద్ర ప్రభుత్వం మనకిచ్చింది సుస్మిపి యా లు, శూన్య హస్తలు, తెలంగాణకు జరిగింది ఏమీ లేదని అన్నారు.

తెలంగాణ మోడల్ దేశానికి ఆదర్శం అయిందని అన్నారు

ఎమ్మెల్యే గారు కోరినట్లు మన ముఖ్యమంత్రి గారు ఒక్కొక్క మున్సిపాలిటీకి 25 కోట్ల రూపాయల గ్రాంట్ మంజూరు చేశారని ఆ నిధులను విడుదల చేయి ఏర్పాట్లు చేస్తానని తెలిపారు.

స్థానిక సింధు వార్డులోరిటైర్డ్ అయిన బి హెచ్ ఇ ఎల్ కార్మికులు ఉన్నారని, వారికి కొత్త ఆసరా పెన్షన్, కొత్త రేషన్ కార్డులకు ప్రతిపాదనలు పంపించాలని కలెక్టర్ ను ఆదేశించారు.

తెల్లపూర్ మున్సిపాలిటీ లో యాదవులు కురుమల కోరిక మేరకు, బీరప్ప గుడికి 20 కోట్ల రూపాయల విలువ గల భూమిని అందించడం జరిగిందని తెలిపారు. ఆలయ అభివృద్ధికి కూడా శంకుస్థాపన చేయడం జరి

ఎఫ్‌టిఏ చర్చల కోసం యూకెలో పర్యటించనున్న కేంద్ర వాణిజ్యం మరియు పరిశ్రమల మంత్రి

న్యూఢిల్లీ, జులై 10:కేంద్ర వాణిజ్యం మరియు పరిశ్రమలు, వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం ఉ ప్రజాపంపిణీ మరియు జౌళి శాఖ మంత్రి శ్రీ పీయూష్ గోయల్ జూలై 10 నుండి 11వ తేదీ వరకు యూకెలో పర్యటించనున్నారు. మంత్రి తన పర్యటనలో భారత్ మరియు యూకె మధ్య ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్(ఎఫ్ టిఏ)మాత్రమే కాకుండా ఈఎఫ్‌టిఏతో వాణిజ్య మరియు ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం (టీఈపీఏ) పురోగతి గురించి చర్చించడానికి యూరోపియన్ ఫ్రీ ట్రేడ్ అసోసియేషన్ (ఈఎఫ్‌టిఏ) సభ్య దేశాల మంత్రులతో కూడా సమావేశమవుతారు.

భారతదేశం మరియు యకె రెండు దేశాలు తమ ఆర్థిక సంబంధాలను విస్తరించుకోవడానికి మరియు మెరుగైన ద్వైపాక్షిక వాణిజ్యం కోసం మార్గాలను అన్వేషించడానికి కట్టుబడి ఉన్నందున ఈ సందర్శన కీలకమైన సమయంలో వస్తుంది. ఎఫ్‌టిఏ చర్చలు ఊపందుకోవడంతో ఈ పర్యటన చర్చలను మరింత ముందుకు తీసుకెళ్లడం మరియు ఆర్థిక వృద్ధిని నడిపించే మరియు రెండు దేశాల మధ్య సంబంధాలను బలోపేతం చేసే సమగ్రమైన మరియు పరస్పర ప్రయోజనకరమైన ఒప్పందానికి మార్గం సుగమం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది.

పర్యటన సందర్భంగా వాణిజ్యం మరియు పరిశ్రమల మంత్రి తన యూకె సహచరులతో పాటు అంతర్జాతీయ వాణిజ్య కార్యదర్శితో పాటు వివిధ రంగాలు మరియు పరిశ్రమల ప్రతినిధులతో ఉన్నత స్థాయి సమావేశాలలో పాల్గొంటారు. ఈ సమావేశాలు వాణిజ్య అడ్డంకులను పరిష్కరించడం, పెట్టుబడులను ప్రోత్సహించడం మరియు సాంకేతికత, ఆవిష్కరణలు మరియు మేధో సంపత్తి హక్కులు వంటి రంగాలలో మరింత సహకారాన్ని పెంపొందించడంపై దృష్టి సారించి ఎఫ్‌టిఏ చర్చల యొక్క ముఖ్య ప్రాధాన్యతలు మరియు లక్ష్యాలను చర్చించడానికి అవకాశం కల్పిస్తాయి.

ఇంకా ఈఎఫ్‌టిఏతో టిఈపిఏ కొనసాగుతున్న చర్చలలో పురోగతిని అంచనా వేయడానికి ఈఎఫ్‌టిఏ సభ్య దేశాల (స్విట్జర్లాండ్, నార్వే, ఐస్‌లాండ్ మరియు లిచ్‌టెన్‌స్టైయిన్) మంత్రులు మరియు అధికారులతో కూడా మంత్రి సమావేశమవుతారు. టి ఈ పి ఏ భారతదేశం మరియు ఈఎఫ్‌టిఏ సభ్య దేశాల మధ్య వాణిజ్య మరియు ఆర్థిక సహకారాన్ని పెంపొందించడం, పెరిగిన పెట్టుబడులు, తగ్గిన వాణిజ్య అడ్డంకులు మరియు ఎక్కువ మార్కెట్ యాక్సెస్‌కు అనుకూలమైన వాతావరణాన్ని పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకుంది.

వాణిజ్యం మరియు పరిశ్రమల మంత్రి పర్యటన భారత ప్రభుత్వం తన అంతర్జాతీయ భాగస్వాములతో చురుకుగా పాల్గొనడానికి మరియు ఆర్థిక వృద్ధి మరియు అభివృద్ధికి అవకాశాలను అన్వేషించడానికి నిబద్ధతను నొక్కి చెబుతుంది. ఇది భారతదేశం మరియు యుకె రెండు ఆర్థిక వ్యవస్థలకు ప్రయోజనం చేకూర్చడమే కాకుండా వారి సంబంధిత పౌరుల శ్రేయస్సు మరియు సంక్షేమానికి దోహదపడే బలమైన మరియు పరస్పర ప్రయోజనకరమైన వాణిజ్య సంబంధాలను ఏర్పరచుకోవాలనే సంకల్పాన్ని ప్రతిబింబిస్తుంది.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కోసం బ్యాంకర్ల అవగాహన కార్యశాలను నిర్వహించనున్న పింఛన్లు & పింఛనుదార్ల సంక్షేమ విభాగం (డీఓపీపీడబ్ల్యూ)

న్యూఢిల్లీ, జులై 10:పింఛనుదార్లు ఉ కుటుంబ పింఛనుదార్ల "జీవన సౌలభ్యం" పెంపొందించడానికి, కేంద్ర సిబ్బంది ఉపింఛన్ల శాఖ సహాయ మంత్రి డా.జితేంద్ర సింగ్ ఆధ్వర్యంలో, పింఛన్లు ఉ పింఛనుదార్ల సంక్షేమ విభాగం కృషి చేస్తోంది. పెన్షన్ల సంబంధిత ప్రక్రియ డిజిటలీకరణ సహా అనేక సంక్షేమ చర్యలను ఈ విభాగం చేపట్టింది. గత 50 ఏళ్లలో పింఛన్ల నియమాల్లో చాలా మార్పులు జరిగాయి, అనేక ఆదేశాలు/సూచనలు జారీ అయ్యాయి. వాటన్నింటినీ కలిపి, కేంద్ర ప్రజా సేవ (పింఛన్లు) నియమాలు, 2021 రూపంలో డిసెంబర్ 2021లో తీసుకువచ్చారు.

పింఛన్ల పంపిణీలో బ్యాంకులు ప్రధాన పాత్ర పోషిస్తాయి కాబట్టి, పింఛన్లు ఉ పింఛనుదార్ల సంక్షేమ విభాగం, 'సెంట్రల్ పెన్షన్ ప్రాసెసింగ్ సెంటర్స్ (అఖఖఅలు) ఆఫ్ బ్యాంక్స్' పేరిట అవగాహన కార్యశాలలు నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా, స్టేట్ బ్యాంక్ అధికారుల కోసం రేపు కార్యశాల నిర్వహిస్తోంది. పింఛన్లు ఉ పింఛనుదార్ల సంక్షేమ విభాగం కార్యదర్శి శ్రీ వి.శ్రీనివాస్ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వ బృందం శ్రీనగర్‌లో ఈ కార్యక్రమం ఏర్పాటు చేసింది.

పింఛన్ల పంపిణీకి సంబంధించిన నియమాలు, విధానాలపై బ్యాంకులకు అవగాహన కల్పించడం, పింఛనుదార్ల "జీవన సౌలభ్యం" పెంపొందించడానికి భారత ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల గురించి వివరించడం ఈ కార్యశాలల లక్ష్యం. పింఛన్ల జారీ ప్రక్రియలో బ్యాంకులు ఎదుర్కొంటున్న సమస్యలు, పింఛనుదార్ల ఫిర్యాదులు, బ్యాంక్ అధికారుల సూచనలు వంటి అంశాలపైనా ఈ కార్యశాలలో చర్చిస్తారు.

స్టేట్ బ్యాంక్ అధికారుల కోసం నిర్వహించే ఈ కార్యశాలను ఈ నెల 10 ఉ 11 తేదీల్లో శ్రీనగర్‌లోని షేర్-ఇ-కశ్మీర్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్‌లో ఏర్పాటు చేశారు. సీపీపీలు, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పింఛన్ సంబంధిత విభాగాల నుంచి 50 మందికి పైగా అధికారులు ఈ కార్యశాలలో పాల్గొంటారు. 2023-24లో, బ్యాంకర్ల అవగాహన కార్యశాలలను ఇతర బ్యాంకుల కోసం కూడా నిర్వహిస్తారు. పింఛనుదార్లకు పింఛన్ సహా వివిధ బ్యాంకింగ్ సేవలను ఒకే చోట అందించే లక్ష్యంతో డీవోపీపీడబ్ల్యూ ప్రారంభించిన 'సమీకృత పింఛనుదార్ల పోర్టల్'తో 17 బ్యాంకులను ఏకీకృతం చేయడానికి ఈ కార్యశాలలో విధివిధానాలు రూపొందించాలని కూడా భావిస్తున్నారు. కేంద్ర మంత్రి డా.జితేంద్ర సింగ్, 2022 అక్టోబర్‌లో, 'సమీకృత పింఛనుదార్ల పోర్టల్'తో ఎన్‌బీఐ పెన్షన్ సేవ పోర్టల్‌ను ఏకీకృతం చేశారు.

ఇక కాంగ్రెస్‌లోకి వలసలు జోరందుకుంటాయి - పొంగులేటి శ్రీనివాసరెడ్డి

హైదరాబాద్, జులై 10: తెలంగాణలో కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని ప్రజలు నమ్ముతున్నారని మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఈ నెలాఖరు నుంచి కాంగ్రెస్ పార్టీలోకి వలసల ఫ్లో మొదలవుతుందని చెప్పారు. ఇటీవలే కాంగ్రెస్‌లో చేరిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఈరోజు హైదరాబాద్‌లో భట్టి విక్రమార్కతో సమావేశం అయ్యారు. అనంతరం పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. పాలమూరులో కాంగ్రెస్ సభ ఖమ్మం సభను మరిపించేలా ఉంటుందని అన్నారు. ప్రజల ఏం కోరుకుంటున్నారో దానిని నెరవేర్చడమే తమ అజెండా అని అన్నారు.

వ్యక్తిగత పదవుల కోసం తాను కానీ, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క కానీ పని చేయడం లేదని అన్నారు. బీఆర్ఎస్‌తో పాటు అన్ని పార్టీల నుంచి కాంగ్రెస్‌లోకి రావడానికి పలువురు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. బీఆర్ఎస్ నేతలు పీసీసీ, ఐఐసీసీ నేతలతో టచ్‌లో ఉన్నారని తెలిపారు. ఈ నెలాఖరు నుంచి బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి ఫ్లో మొదలవుతుందని అన్నారు. కాంగ్రెస్‌లో చేరే నేతల సంఖ్య రెండు అంకెల్లో ఉంటుందని అన్నారు. కేసీఆర్ ను గద్దెదించే వరకూ తమ పోరాటం సాగుతుందని చెప్పారు.ప్రధాని మోడీ పర్యటనను కేసీఆర్ నిజంగా బహిష్కరించిందా బహిష్కరించినట్టుగా నటించారా అనేది ప్రజలకు తెలుసునని.. అది త్వరలోనే బయటకు వస్తుందని అన్నారు. మోడీ, కేసీఆర్‌ల మధ్య నువ్వు కొట్టినట్టు చేయి.. నేను ఏడ్చినట్టు చేస్తా అనే బంధం ఉందని విమర్శించారు.

తాను ఇటీవల ఏపీ సీఎంవో కార్యాలయానికి వెళ్లానని అయితే సీఎం జగన్‌ను కలవలేదని చెప్పారు. సీఎంవోలోని అధికారులను కలిశానని తెలిపారు. దేశంలోని నాలుగైదు రాష్ట్రాల్లో తనకు వ్యాపారాలు ఉన్నాయని.. అందులో ఏపీలో కూడా ఉందని.. అందుకే సీఎంవోలోని అధికారులను కలవడం జరిగిందని చెప్పారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ మీద ఆలోచన లేదనే స్పష్టత వారికి ఉందన్నారు. వైఎస్ షర్మిల అంశం తన పరిధిలోనిది కాదని చెప్పారు. ఆమె చేరిక విషయం అధిష్టానం చూసుకుంటుదని తెలిపారు.

భట్టి విక్రమార్క మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవడమే తమ ముందు ఉన్న లక్ష్యం అని అన్నారు. వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకోస్తామని ధీమా వ్యక్తం చేశారు.

ఆపరేషన్ గోల్డ్‌మైన్ కింద సూరత్ అంతర్జాతీయ విమానాశ్రయంలో రూ. 25.26 కోట్ల విలువైన 48 కిలోల గోల్డ్ పేస్ట్‌ను స్వాధీనం చేసుకున్న డీఆర్ఐ

న్యూఢిల్లీ, జులై 10:ఆపరేషన్ గోల్డ్‌మైన్‌లో భాగంగా డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డీఆర్ఐ) సూరత్ అంతర్జాతీయ విమానాశ్రయంలో రూ. 25.26 కోట్ల విలువ చేసే 48.20 కిలోల గోల్డ్ పేస్ట్‌ను స్వాధీనం చేసుకుంది. ఇటీవలి కాలంలో విమానాశ్రయంలో పెద్ద మొత్తంలో స్వాధీనం చేసుకున్న బంగారంలో ఇది ఒకటి.

భారతదేశంలోకి పేస్టు రూపంలో అక్రమంగా బంగారం తరలిస్తున్నారని నిఘా విభాగాల నుంచి అందిన నిర్దిష్ట సమాచారం ఆధారంగా 07.07.2023న సూరత్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ ఫ్లైట్ నంబర్. ఎచీ172లో షార్జా నుంచి వచ్చిన ముగ్గురు ప్రయాణికులను డీఆర్ఐ అధికారులు అడ్డగించారు. వారి హ్యాండ్ బ్యాగేజీ, చెక్ ఇన్ లగేజీ ని నిశితంగా పరిశీలించారు. 5 బ్లాక్ బెల్టుల్లో 20 తెల్ల రంగు ప్యాకెట్లలో 43.5 కిలోల బంగారాన్ని పేస్ట్ రూపంలో అధికారులు గుర్తించారు. సూరత్ అంతర్జాతీయ విమానాశ్రయం అధికారుల సహాయంతో ప్రయాణికులను డీఆర్ఐ అధికారులు విచారించారు. భారత్‌లోకి అక్రమంగా తరలించేందుకు బంగారాన్ని దాచిపెట్టినట్లు విచారణలో తేల్చింది. అధికారులు స్క్రీనింగ్, పరీక్షలను తప్పించుకోవడానికి ఇమ్మిగ్రేషన్‌కు ముందు ఉన్న మరుగుదొడ్డిలో బంగారం మార్పిడి చేయాలని అనుకున్నారు.అధికారులు మరిన్ని తనిఖీలు నిర్వహించి ఇమ్మిగ్రేషన్ చెక్‌పాయింట్ ప్రక్కనే ఉన్న పురుషుల వాష్‌రూమ్‌లో పేస్టు రూపంలో ఉన్న మరో 4.67 కిలోల బంగారాన్ని గుర్తించారు. స్వాధీనం చేసుకున్న బంగారాన్ని సిఐఎస్ఎఫ్ కు డీఆర్ఐ అప్పగించింది. పేస్టు రూపంలో స్వాధీనం చేసుకున్న మొత్తం 48.20 కిలోలబంగారం నుంచి దాదాపు , 42 కిలోల కంటే ఎక్కువ బరువున్న బంగారం (స్వచ్ఛత 99%) వెలికి తీసురారు. స్వాధీనం చేసుకున్న బంగారం విలువ సుమారు 25.26 కోట్ల రూపాయల వరకు ఉంటుంది..

కస్టమ్స్ చట్టం, 1962 కింద ప్రయాణికుల నుంచి డీఆర్ఐ అధికారులు స్టేట్‌మెంట్ రికార్డ్ చేశారు. వారు అందించిన సమాచారం మేరకు ఒక అధికారితో పాటు 3 మంది ప్రయాణికులను అరెస్టు చేశారు. ఇప్పటి వరకు జరిగిన విచారణలో సూరత్ అంతర్జాతీయ విమానాశ్రయంలో వ్యవస్థీకృత స్మగ్లింగ్ రాకెట్ కార్యకలాపాలు సాగిస్తున్నట్లు వెల్లడయింది. విమానాశ్రయంలోని అధికారులతో సహా ఇతర వ్యక్తుల ప్రమేయాన్ని కనుగొనడానికి తదుపరి దర్యాప్తు, మొత్తం సిండికేట్‌ను నిర్వీర్యం చేయడానికి డీఆర్ఐ చర్యలు ప్రారంభించింది. చర్య స్మగ్లింగ్ సిండికేట్ కార్యకలాపాలను డీఆర్ఐ ఛేదించింది. దేశంలో అధిక-విలువైన వస్తువుల అక్రమ రవాణాను అరికట్టేందుకు చేస్తున్న నిరంతర ప్రయత్నంలో భాగంగా సూరత్ విమానాశ్రయంలో డీఆర్ఐ తనిఖీలు నిర్వహించింది.

మంత్రి సబితా ఇంద్రారెడ్డిని కలిసిన జడ్పీచైర్మన్ కమల్ రాజు

- మధిరనియోజకవర్గంలో పలుసమస్యలపై వినతిపత్రంఅందజేసిన కమలరాజు

ఖమ్మం, జులై 10: (నేటినిజం ప్రతినిధి): మధిరనియోజకవర్గ కేంద్రం మధిరలో ప్రభుత్వ జూనియర్ కళాశాలకు నూతన తరగతి గదులు మంజూరు చేయాలని, నియోజకవర్గంలోని పలు సమస్యలపై విద్యాశాఖమంత్రి సబితా ఇంద్రారెడ్డి ని జిల్లాపరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు సోమవారం హైదరాబాద్ లోని వారి నివాసంలో కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన మంత్రి సబితా ఇంద్రారెడ్డి నూతన తరగతి గదుల నిర్మాణానికి కృషి చేస్తాం అని పేర్కొన్నారు.

ఎంపీ వద్దిరాజు రవిచంద్ర-విజయలక్ష్మీలకు మధుర మీనాక్షి అమ్మవారి ఆశీస్సులు



ఖమ్మం, జులై 10: (నేటినిజం ప్రతినిధి): రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర-విజయలక్ష్మీ దంపతులు సోమవారం ఉదయం మధుర(మధురై)మీనాక్షి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. పెట్రోలియం,నహజవాయువు పార్లమెంటరీ స్థాయి సంఘం స్టడీ టూర్ లో భాగంగా ఎంపీ రవిచంద్ర-విజయలక్ష్మీ దంపతులు మధురై వెళ్లారు. అమ్మవారి దర్శనానికి విచ్చేసిన రవిచంద్ర-విజయలక్ష్మీ దంపతులు, వద్దిరాజు ప్రీతమ్ లకు వేద పండితులు వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికి,శాలువాతో సత్కరించి అమ్మ వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు,తమ ఆశీర్వచనాలు పలికారు.

లారీని ఢీకొన్న కారు.. నలుగురికి తీవ్రగాయాలు

తిరుపతి, జులై 10:నాయుడుపేట పోతులపట్టు ప్రధాన రహదారి తిరుపతి రూరల్ మండలం 150 బైపాస్ రోడ్డులో వకులమాత గుడి సమీపంలో తుమ్మలగుంట దగ్గర బెంగళూరు నుండి గుంటూరుకు వెళ్తున్న కారును వెనుక నుండి సోమవారం లారీ ఢీకొనడంతో కారు ముళ్లపొదల్లో గుంటూరుకు చెందిన నజీర్, నవీన్, పరిస్థితి విషమంగా ఉంది. డ్రైవర్ పర్వేజ్. దీంతో నలుగురికి తీవ్ర గాయాలయినాయి. చికిత్స నిమిత్తం వారిని రుయా హాస్పిటల్ కి 108 వాహనంలోతరలించారు. దీనిపై తిరుపతి రూరల్ ఎంఆర్ పల్లి పోలీసు లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

"నేను కొట్టినట్లు చేస్తా..నువ్వు ఏడ్చినట్లు చెయ్యి"

- కేసీఆర్ పట్ల ప్రధాని నరేంద్ర మోడీ తీరు పై పొంగులేటి సెటైర్

హైదరాబాద్ జూలై 10 (ఎక్స్ ప్రెస్ న్యూస్); : వైఎస్సార్‌టీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తన పార్టీని కాంగ్రెస్ పార్టీలో విలీనం చేయబోతున్నారంటూ గత కొన్ని రోజులుగా ఊహాగానాలు వెలువడుతున్న నేపథ్యంలో హస్తం పార్టీ నేత పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. షర్మిల చేరికకు సంబంధించి పార్టీలో పెద్ద వాళ్ళు ఉన్నారని, ఈ వ్యవహారాన్ని వాళ్లే చూసుకుంటారని తేల్చిచెప్పారు. ఏపీ వెళ్లి సీఎంవో అధికారులను మాత్రమే కలిశానని, సీఎం జగన్‌ను తాను కలవలేదని వివరణ ఇచ్చారు. తన సంస్థకు చెందిన కాంట్రాక్ట్ సంబంధించిన అంశాలు అధికారులతో చర్చించానన్నారు. షర్మిల టాపిక్ ఏమాత్రం చర్చించలేదని, వైఎస్ఆర్సీపీ పార్టీని తెలంగాణలో జగన్ వద్దనుకున్నారన్నారని వెల్లడించారు. సోమవారం సీఎల్పీ నేత భట్టి నివాసానికి వెళ్లిన పొంగులేటి ఆయనతో భేటీ అయ్యారు. అనంతరం పొంగులేటి మీడియాతో మాట్లాడారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిన తర్వాత తమ జిల్లా నేత భట్టి విక్రమార్కను మర్యాదపూర్వకంగా కలవాలని వచ్చామని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. జిల్లాకు సంబంధించిన రాజకీయాలపై భట్టితో చర్చించామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ పరిపాలనను బంగాళాఖాతంలో కలపడంపై చర్చించామన్నారు. కేసీఆర్ పట్ల ప్రధాని నరేంద్ర మోడీ తీరు "నేను కొట్టినట్లు చేస్తా.. నువ్వు ఏడ్చినట్లు చెయ్యి" అన్నట్లుగా ఉందంటూ సెటైర్ విసిరారు. రాష్ట్రంలో ఇప్పుడు రెండే వర్గాలు ఉన్నాయని.. అవి ఒకటి ప్రభుత్వ అనుకూల వర్గం, రెండు వ్యతిరేక వర్గం అని చెప్పుకొచ్చారు. ప్రజలు ఈసారి కేసీఆర్‌ను ఇంటికి పంపాలని బలంగా డిసైడ్ అయి ఉన్నారన్నారు.

పెండింగ్ బిల్లులు క్లియర్.. గవర్నర్ తమిళిసై మెత్తబడ్డారా!..

హైదరాబాద్ జూలై 10 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: తెలంగాణ సర్కార్‌పై గవర్నర్ తమిళిసై మెత్తబడ్డారు. రాజ్‌భవన్ ప్రగతిభవన్ మధ్య దూరం తగ్గినట్టుగా తాజాగా ఒక పరిణామం స్పష్టం చేసింది. పెండింగ్ బిల్లులను జూలై 15లోగా క్లియర్ చేస్తామని తెలంగాణ రాజ్‌భవన్ వర్గాలు వెల్లడించాయి. మున్సిపల్, ప్రైవేట్ యూనివర్సిటీ బిల్లులు గత కొంత కాలంగా పెండింగ్‌లో ఉన్న సంగతి తెలిసిందే. ఈ బిల్లులను గవర్నర్ పెండింగ్‌లో పెట్టడంతో బీఆర్ఎస్ నుంచి తీవ్ర విమర్శలు వ్యక్తమయ్యాయి.గవర్నర్ తమిళిసై తీరుపై తెలంగాణ సర్కార్ సుప్రీంకోర్టుకు కూడా వెళ్లిన సంగతి తెలిసిందే. దీంతో రాజ్‌భవన్, ప్రగతిభవన్ మధ్య ఆ సమయంలో పెరిగిన దూరం ఇప్పటికీ కొనసాగుతూనే ఉంది. అయితే.. తాజాగా గవర్నర్ పెండింగ్ బిల్లులను జూలై 15లోగా క్లియర్ చేస్తామని స్పష్టం చేయడంతో రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చ నడుస్తోంది.

గవర్నర్ ఆమోదించిన బిల్లులు..

1) ది తెలంగాణ మోటార్ వెహికల్ ట్యాక్సేషన్ (సవరణ) బిల్లు-2022

2) ది తెలంగాణ మునిసిపాలిటీస్ (సవరణ) బిల్లు-2023

3) ది ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ (సవరణ) బిల్లు-2023

పెండింగ్‌లో ఉన్నవి..

1) ది తెలంగాణ స్టేట్ ప్రైవేట్ యూనివర్సిటీస్ (ఎస్టాబ్లిష్‌మెంట్ అండ్ రెగ్యులేషన్) (సవరణ) బిల్లు-2022

2) ది తెలంగాణ మునిసిపల్ లాస్ (సవరణ) బిల్లు-2022

పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే గోవర్ధన్

నిజామాబాద్, జులై 10:కామారెడ్డి ఎమ్మెల్యే గంప గోవర్ధన్ దోమకొండ మండలంలోని అంబర్పేట గ్రామంలో ఇవాళ పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనం, మన ఊరు-మన బడిలో నిర్మించిన పాఠశాలను, గ్రామంలో సిమెంటు రోడ్లను, గ్రామంలో మెయిన్ రోడ్డు నుండి వడ్డెర కాలనీ వరకు ఏర్పాటు చేసిన బీటి రోడ్లను ఆయన ప్రారంభించారు ఆయన వెంట భారత రాష్ట్ర సమితి జిల్లా మండల నాయకులతో పాటు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రజాసమస్యల పరిష్కారం కోసం గ్రీవెన్స్:పోలీస్ కమిషనర్

ఖమ్మం, జులై 10: (నేటినిజం ప్రతినిధి): ప్రజాసమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న గ్రీవెన్స్ కార్యక్రమం పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన బాధితుల ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించిన పోలీస్ కమిషనర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదులో వృద్ధాప్యంలో వారసులు పట్టించుకోకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని పలు ఫిర్యాదు వచ్చాయి. అదేవిధంగా భూవివాదాలు, కుటుంబ, వ్యక్తిగత సమస్యలతో పాటు ఆర్థిక లావాదేవీలు, భార్యభర్తల సమస్యలపై వచ్చిన బాధితుల ఫిర్యాదులను పరిశీలించారు. ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకొవాలని సంబంధిత పోలీస్ స్టేషన్ల ఎస్ హెచ్వో అధికారులకు ఆదేశించారు.

శ్రీధర్ మృతిపట్ల సంతాపం వ్యక్తం చేసిన మంత్రి పువ్వాడ

ఖమ్మం, జులై 10: (నేటినిజం ప్రతినిధి): మాజీమార్కెట్ కమిటీ చైర్మన్, జిల్లాకాంగ్రెస్ పార్టీ నాయకుడు మానుకొండ రాధాకిషోర్ ద్వితీయ కుమారుడు మానుకొండ శ్రీధర్ అకాల మృతిపట్ల రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సంతాపం వ్యక్తం చేశారు. బాలపేటలోని వారి నివాసంలో ఉంచిన శ్రీధర్ భౌతికాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘననివాళులు అర్పించారు. అతి చిన్న వయసులో గుండె నొప్పితో మృతి చెందడం అత్యంత బాధాకరమ న్నారు. మానుకొండ రాధాకిషోర్ కుటుంబాన్ని మంత్రి పువ్వాడ ఓదార్చారు. శ్రీధర్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే సీతక్కను ముఖ్యమంత్రిని చేస్తా

-టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్ జూలై 10 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని తానా సభల్లో టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీలో దళితులు, గిరిజనులకు పెద్ద పీట వేస్తామన్నారు. అవసరమైతే సీతక్కను ముఖ్యమంత్రిని చేస్తామని రేవంత్ పేర్కొన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపడితే దళితులు, గిరిజనులకు డిప్యూటీ సీఎం పదవి ఇవ్వాలని రేవంత్‌ను ఎన్నారైలు కోరారు. దీనికి సమాధానంగా రేవంత్.. అవసరమైతే సీతక్కను సీఎం చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ పేదల పక్షాన, ఎస్సీ, ఎస్టీల పక్షాన నిలుస్తుందన్నారు. దళితుడైన మల్లికార్జున ఖర్గేను కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడిని చేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ వచ్చేసి దళితులు, గిరిజనులకు అనుకూలంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఎవరైనా ముఖ్యమంత్రులు కావొచ్చన్నారు. పని చేసే వారికి గౌరవం కచ్చితంగా దక్కుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఫైరవీలు చేసుకోవాల్సిన అవసరం లేదని రేవంత్ అన్నారు.

ప్రతియువకుడు తప్పనిసరిగా లైసెన్స్ తీసుకోవాలి..మంత్రి పువ్వాడ

-సెప్టెంబర్23 వరకు ప్రతిరోజూ ఈ ప్రక్రియ కొనసాగుతుంది

-నేటి వరకు మొత్తం 259మందికి లైసెన్స్

- ఎల్ఎల్ఆర్‌లు పంపిణి చేసిన మంత్రిపువ్వాడ అజయ్ కుమార్

ఖమ్మం, జులై 10: (నేటినిజం ప్రతినిధి): రోడ్లపై వాహనాలు నడుపుతున్న ప్రతి యువకుడు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ పొందాలని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. పువ్వాడ ఫౌండేషన్ అధ్వర్యంలో గత నాలుగు రోజులుగా కొనసాగుతున్న ఉచిత లైసెన్సు కార్యక్రమం ఉధృతంగా కొనసాగుతుంది. వీడియోస్ కాలనీ క్యాంపు కార్యాలయంలో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ చొరవతో ప్రమాదాల నివారణ కోసం పువ్వాడ ఫౌండేషన్ అధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుంది. ఆన్లైన్ చేసుకున్న వారికి నేడు లెర్నింగ్ లైసెన్స్(ఎల్ఎల్ఆర్)ధృవపత్రలను సోమవారం మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ స్వయంగా పత్రలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఇటీవలే కాలంలో వాహనాలు విపరీతంగా పెరిగాయని,వాహనాలు నడుపుతున్న వారి సంఖ్య నాలుగు ఇంతలు పెరిగిందన్నారు. దాన్ని దృష్టిలో ఉంచుకుని 18సంవత్సరాలు నిండిన ప్రతి యువతీ,యువకుడు లైసెన్స్ పొందాలని కోరారు. లైసెన్స్ పొందాలంటే చాలా సమయం వేచి ఉండాలనే కారణంతో చాలా మంది తీసుకోవడానికి నిర్లక్ష్యం చేస్తున్నారని,ఇలా అనేక మంది వివిధ ఘటనలలో అనుకొని ప్రమాదాల్లో తమ ప్రాణాలను పోగొట్టుకున్నారని పేర్కొన్నారు.

అలాంటి వారి కోసమే డ్రైవింగ్ లో పలు సూచనలు,సురక్షిత డ్రైవింగ్ కోసం లైసెన్స్ తీసుకుని సురక్షితంగా ఉండాలని సూచించారు.

ఇప్పటి వరకు నేను చేసిన అనేక కార్యక్రమాల్లో యువకులకు డ్రైవింగ్ లైసెన్స్ ఇవ్వగలగటం చాలా సంతృప్తిని ఇచ్చిందన్నారు. వాడవాడ పువ్వాడ కార్యక్రమంలో అనేక పనులు పరిష్కరించపడ్డాయని,వాడ వాడలో పువ్వాడ ఉండడు అని పిచ్చి ప్రేలాపనలు పేలుతున్నారని అవి మానుకుంటే మంచిదన్నారు. పువ్వాడ.. వాడల్లో కాదు ప్రజల గుండెల్లో ఉన్నాడని,అది తెలిసిన మీరు భయంతో గుండెలు బాదుకుంటున్నరని విమర్శించారు. కొందరు వక్ర బుద్ధితో ఖమ్మంలో నీచ రాజకీయాలు చేస్తున్నారని,సభ్యసమాజం తలదించుకునే విధంగా రాజకీయాలు చేయడం ద్వారా ప్రజల్లో మీరే పలచన అవుతారని గుర్తుంచుకోవాలన్నారు. మొత్తం నేడు103మంది స్లోట్ బుక్ చేసుకోగా,156మందికి ఎల్ఎల్ఆర్ ధృవపత్రలను అందజేశారు. నేటి వరకు మొత్తం 259 మంది ఎల్ఎల్ఆర్ లైసెన్స్ పొందారు. కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, ఆర్డివో కిషన్ రావు, జిల్లా ఆర్టిఏ మెంబర్ వల్లభనేని రామారావు, సుడా చైర్మన్ విజయ్ కుమార్, ఎంవీఐ వరప్రసాద్,

ఆర్జేసీ కృష్ణ, కార్పొరేటర్ లు నాగండ్ల కోటేశ్వరరావు, సర్పంచ్ మెంటేం రామారావు, దొరెపల్లి శ్వేత, నాయకులు పైడిపల్లి సత్యనారాయణ, పాల్వంచ కృష్ణ, తన్నీరు శోబారాణి, తాజుద్దీన్ తదితరులు ఉన్నారు.

దొంగతనాలకు పాల్పడుతున్న మహిళ అరెస్ట్

-రెండు కేసులలో 38.06 గ్రాముల బంగారం, 8 తులాల వెండి స్వాదినం

రాజన్న సిరిసిల్ల, జులై 10:(నేటినిజం ప్రతినిధి): వృద్ధ మహిళాలే లక్ష్యంగా వారి ఆలోచన విధానాలను వక్కదో పట్టిస్తూ దొంగతనాలకు పాల్పడుతున్న మహిళను అరెస్ట్ చేసి, ఆమె వద్ద నుండి రెండు కేసులలో 38.06 గ్రాముల బంగారం,8 తులాల వెండి స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. సోమవారం ముస్తాబద్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సిఐ ఉపేందర్ వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా నిందితురాలు గంభీరావుపేటకు చెందిన పాటి సునీత, దొంగిలించిన బంగారు గుండ్లు(20), హేనేలు (04), పుస్తె (01), వెండి గాజులు(04), బంగారు పడిగెలు (02), బంగారు చైన్ ఒకటి, పుస్తెలను సీఐ ఉపేందర్ మీడియా ముందు ప్రవేశ పెట్టారు. ఈ సందర్భంగా సీఐ ఉపేందర్ మాట్లాడుతూ ముస్తాబాద్ యస్ఐ సిబ్బందితో నమ్మదగిన సమాచారం మేరకు ముస్తాబాద్ బస్ స్టాండ్ వద్ద సోమవారం రోజున మధ్యాహ్నం 12 గంటల సమయంలో వహనాల తనిఖీ చేయుచుండగా అనుమానాస్పదంగా కనిపించిన గంభీరావు పేట గ్రామానికి చెందిన పాటి సునీతను వట్టుకున్నట్లు పేర్కొన్నారు. ఆమెను విచారించగా నేరం అంగీకరించినట్లు పేర్కొన్నారు. ఒంటరిగా ఉన్న వృద్ధులే లక్ష్యంగా చేసుకొని, వారి వద్ద బంగారు ఆభరణాలను నిందితురాలు దొంగతనం చేస్తుందని పేర్కొన్నారు. కాగా నిందితురాలు మే 9న నామాపూర్ గ్రామానికి చెందిన జంగిటి బాలవ్వ వద్దకు వెళ్లి ఆమెకు కళ్ళు తాగించి ఆమె మేడలో నుండి బంగారు గుండ్లు, పడిగెలు, వెండి గాజులు ఎత్తుక వెళ్లడం జరిగిందని తెలిపారు. జులై 3న పోత్గల్ గ్రామానికి చెందిన మర్రిపల్లి నర్సవ్వ ఫించన్ పైసల కోసం ముస్తాబాద్ బ్యాంక్ కి రాగా ఆమెకు మాయ మాటలు చెప్పి, కళ్ళు తాగించి, ఆమె మెడలోంచి బంగారు చైన్ ను ఎత్తుకు వెళ్లడం జరిగిందన్నారు.

ఈ రెండు కేసులలో పాటి సునీతను ముస్తాబద్ పోలీసులు ముస్తాబద్ మండలంలోని బస్టాండ్ వద్ద నుమారు 12 గంటల సమయంలో అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించడం జరిగిందని సిఐ ఉపేందర్ వెల్లడించారు. ఈ రెండు కేసులల్లో కీలక పత్ర పోషించిన చంద్రశేఖర్, రాజశేఖర్, శ్రీనివాస్, కుమార్, దామోదర్, వెంకటేష్ లను సిఐ అభినందించారు. అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అలాంటి వ్యక్తులు మీద పోలీస్ వారికి సమాచారం అందించాలని, అదేవిధంగా నేరాల నియంత్రణలో,నేరస్తులకు శిక్షలు పడటంలో సీసీ కెమెరాల పత్ర కీలకం అని ప్రతి ఒక్కరు గ్రామల్లో సీసీ కెమెరాల ఏర్పాటు చేసుకోవాలని సిఐ కోరారు. ఈ సమావేశంలో ముస్తాబద్ ఎస్ఐ వెంకటేశ్వర్లు, సిబ్బంది, చంద్రశేఖర్, రాజశేఖర్, శ్రీనివాస్,హెడ్ కానిస్టేబుల్ రాజేందర్ పాల్గొన్నారు.

పాలేరు నియోజకవర్గ బంజారా ప్రజలకు సీత్లా పండుగ శుభాకాంక్షలు

- బీఆర్ఎస్ ఎస్టీ సెల్ రాష్ట్రనాయకులు బాదావత్ లక్ష్మణ్ నాయక్

ఖమ్మం, జులై 10: (నేటినిజం ప్రతినిధి): పాలేరునియోజకవర్గ బంజారాప్రజలకు గోర్ బంజారా సంస్కృతికి నిదర్శనమైన,ప్రక్రతిని పూజించే పవిత్రమైన సీత్లాపండుగను పురస్కరించుకుని తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ ఎస్టీ సెల్ రాష్ట్రనాయకులు బాదావత్ లక్ష్మణ్ నాయక్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ...ప్రతి సంవత్సరం ఆషాడమాసం పునర్వసు కార్తె మొదటి మంగళవారం సీత్లా పండుగను ఘనంగా జరుపుకోవడం గిరిజనుల ఆనవాయితి అని అన్నారు. ఈ పండగ బంజారాల ప్రత్యేక పండగ అని రైతులు పండించే పంట పైరు, పాడి పశువులకు చీడ,పీడాలు రాకుండ ఉండడం కోసం, సకాలంలో వర్షాలు కురవాలని బంజారా జాతి బిడ్డలం దరు కలిసిమెలిసి ఊరురా సీత్లా భవానికు బోనాలు సమర్పించి ఘనంగా సీత్ల పండుగను జరుపుకుంటారని తెలిపారు. జాతి ఐక్యతకు మారు పేరుగా ఈ పండుగ నిలుస్తుందని తెలి పారు. ఈ సందర్భంగా యావత్ బం జారా జాతి బిడ్డలకు బాదావత్ లక్ష్మ ణ్ నాయక్ శుభాకాంక్షలు తెలియజేశారు.

ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై దృష్టి సారించాలి...!

- జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్

సంగారెడ్డి,జులై 10 (నేటి నిజం ప్రతినిధి) ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించి వేగవంతంగా పూర్తి అయ్యేలా ఆయా అధికారులు చొరవ చూపాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ అధికారులకు సూచించారు.

సోమవారం తన చాంబర్లో బీసీ ,ఎస్సీ, పశు సంవర్ధక, హౌసింగ్, తదితర శాఖల అధికారులతో దళిత బంధు, గొర్రెల పంపిణీ, గృహలక్ష్మి, బీసీలకు ఆర్థిక సాయం, దివ్యాంగుల పింఛన్, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పురోగతిపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆయా పథకాలకు సంబంధించి జిల్లాలో ఇప్పటివరకు ఐ న పురోగతి, ఇంకా చేపట్టాల్సిన ప్రక్రియ గురించి సంబంధిత శాఖల అధికారులతో ఆరా తీశారు.

ఆయా పథకాలకు సంబంధించిన ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. దరఖాస్తుల పరిశీలన, లబ్ధిదారుల ఎంపిక, అన్లైన్ వెరిఫికేషన్ పూర్తి చేసి అర్హులు లబ్ధి పొందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

ఈ సమీక్షలో అదనపు కలెక్టర్ వీరారెడ్డి, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, పశుసంవర్ధక శాఖ జేడి వసంతకుమారి, బీసీ సంక్షేమ అధికారి జగదీష్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రామాచారి, పరిశ్రమల శాఖ జిఎం ప్రశాంత్ కుమార్, డిఆర్డిఏ ఏపీడి జయదేవ్, తదితరులు పాల్గొన్నారు.

పింఛనుదార్ల జీవన సౌలభ్యం పెంపొందించేందుకు భారత ప్రభుత్వ అమలు చేస్తున్న కార్యక్రమాల గురించి కార్యశాలలో అవగాహన

న్యూఢి ల్లీ, జులై 10:పింఛనుదార్లు డ కుటుంబ పింఛనుదార్ల "జీవన సౌలభ్యం" పెంపొందించడానికి, కేంద్ర సిబ్బంది డపింఛన్ల శాఖ సహాయ మంత్రి డా.జితేంద్ర సింగ్ ఆధ్వర్యంలో, పింఛన్లు డ పింఛనుదార్ల సంక్షేమ విభాగం కృషి చేస్తోంది. పెన్షన్ల సంబంధిత ప్రక్రియ డిజిటలీకరణ సహా అనేక సంక్షేమ చర్యలను ఈ విభాగం చేపట్టింది. గత 50 ఏళ్లలో పింఛన్ల నియమాల్లో చాలా మార్పులు జరిగాయి, అనేక ఆదేశాలు/సూచనలు జారీ అయ్యాయి. వాటన్నింటినీ కలిపి, కేంద్ర ప్రజా సేవ (పింఛన్లు) నియమాలు, 2021 రూపంలో డిసెంబర్ 2021లో తీసుకువచ్చారు.

పింఛన్ల పంపిణీలో బ్యాంకులు ప్రధాన పాత్ర పోషిస్తాయి కాబట్టి, పింఛన్లు డ పింఛనుదార్ల సంక్షేమ విభాగం, 'సెంట్రల్ పెన్షన్ ప్రాసెసింగ్ సెంటర్స్ (అఖఖఅలు) ఆఫ్ బ్యాంక్స్' పేరిట అవగాహన కార్యశాలలు నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా, స్టేట్ బ్యాంక్ అధికారుల కోసం రేపు కార్యశాల నిర్వహిస్తోంది. పింఛన్లు డ పింఛనుదార్ల సంక్షేమ విభాగం కార్యదర్శి శ్రీ వి.శ్రీనివాస్ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వ బృందం శ్రీనగర్‌లో ఈ కార్యక్రమం ఏర్పాటు చేసింది.

పింఛన్ల పంపిణీకి సంబంధించిన నియమాలు, విధానాలపై బ్యాంకులకు అవగాహన కల్పించడం, పింఛనుదార్ల ''జీవన సౌలభ్యం'' పెంపొందించడానికి భారత ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల గురించి వివరించడం ఈ కార్యశాలల లక్ష్యం. పింఛన్ల జారీ ప్రక్రియలో బ్యాంకులు ఎదుర్కొంటున్న సమస్యలు, పింఛనుదార్ల ఫిర్యాదులు, బ్యాంక్ అధికారుల సూచనలు వంటి అంశాలపైనా ఈ కార్యశాలలో చర్చిస్తారు.

స్టేట్ బ్యాంక్ అధికారుల కోసం నిర్వహించే ఈ కార్యశాలను ఈ నెల 10 డ 11 తేదీల్లో శ్రీనగర్‌లోని షేర్-ఇ-కశ్మీర్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్‌లో ఏర్పాటు చేశారు. సీపీపీలు, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పింఛన్ సంబంధిత విభాగాల నుంచి 50 మందికి పైగా అధికారులు ఈ కార్యశాలలో పాల్గొంటారు. 2023-24లో, బ్యాంకర్ల అవగాహన కార్యశాలలను ఇతర బ్యాంకుల కోసం కూడా నిర్వహిస్తారు. పింఛనుదార్లకు పింఛన్ సహా వివిధ బ్యాంకింగ్ సేవలను ఒకే చోట అందించే లక్ష్యంతో డీ వోపీ పీ డబ్ల్యూ ప్రారంభించిన 'సమీకృత పింఛనుదార్ల పోర్టల్'తో 17 బ్యాంకులను ఏకీకృతం చేయడానికి ఈ కార్యశాలలో విధి విధానాలు రూపొందించాలని కూడా భావిస్తున్నారు. కేంద్ర మంత్రి డా.జితేంద్ర సింగ్, 2022 అక్టోబర్‌లో, 'సమీకృత పింఛనుదార్ల పోర్టల్'తో ఎన్‌బీఐ పెన్షన్ సేవ పోర్టల్‌ను ఏకీకృతం చేశారు.

మొక్కలతోనే మానవ మనుగడ:జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్

ఖమ్మం, జులై 10: (నేటినిజం ప్రతినిధి): మొక్కలతోనే మానవ మనుగడ అని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ అన్నారు. సోమవారం పద్మశ్రీ వనజీవి రామయ్య, జిల్లా కలెక్టర్ ను ఐడిఓసిలోని కలెక్టర్ ఛాంబర్ లో కలిసి సుమారు20కిలోల వేప విత్తనాలను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...వేపచెట్ల ఆవశ్యకత ఎంతో ఉందని ఆయుర్వేద లో వేప ఎంతో ఉపయోగమని అన్నారు. పద్మశ్రీ వనజీవి రామయ్య తన పెన్షన్ పెంపు, గృహాలక్ష్మి పథక లబ్ధి, మోపెడ్ ఇప్పించగలందులకు కలెక్టర్ ను కోరగా, కలెక్టర్ సానుకూ లంగా స్పందించి, సంబంధిత అధికా రులకు పరిశీలించి, తగుచర్యలకై ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహాలత మొగిలి, శిక్షణా సహాయ కలెక్టర్ రాధిక గుప్తా, డీఆర్డీఓ విద్యాచందన తదితరులు పాల్గొన్నారు.

ఈటల రాజేందర్‌కు భద్రతను పెంచిన కేంద్ర ప్రభుత్వం

హైదరాబాద్ జూలై 10 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: ఎమ్మెల్యే ఈటల రాజేందర్ కు కేంద్ర ప్రభుత్వం భద్రతను పెంచింది. పోలీసు ఉన్నతాధికారుల నుంచి అందిన నివేదిక మేరకు ఈటలకు వై ప్లస్ భద్రత కల్పించింది. ఈ నేపథ్యంలోనే ఈటల ఇంటికి సీఆర్పీఎఫ్ ఇంటెలిజెన్స్ అధికారులు వచ్చారు. ఇటీవల ఈటలకు వై ప్లస్ కేటగిరీ భద్రత కల్పిస్తామని కేంద్రం ప్రకటించింది. అయితే ఈటలకు తగిన భద్రత కల్పిస్తామని మంత్రి కేటీఆర్ ప్రకటించారు. అనంతరం ఈటల భద్రతపై మేడ్చల్ డీసీపీ సందీప్ డీజీపీకి నివేదిక ఇచ్చారు. ఇప్పటివరకు తెలంగాణ ప్రభుత్వం సెక్యూరిటీ ఇవ్వలేదు. ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి నుంచి ప్రాణహాని ఉందని, గుర్తు తెలియని వ్యక్తులు తన ఇల్లు, కార్యాలయం పరిసరాల్లో తిరుగుతున్నారంటూ ఈటల రాజేందర్ ఆరోపణలు చేశారు. ఇప్పటి వరకు ఈటలకు 2 ప్లస్ 2 భద్రత ఉండేది. వై ప్లస్ భద్రత నేపథ్యంలో ఇకపై మొత్తం 11 మంది భద్రతా సిబ్బంది విధుల్లో ఉంటారు. ప్రతి షిఫ్టులో ఇద్దరు చొప్పున పర్సనల్ సెక్యూరిటీ ఆఫీసర్స్(పీఎ?సఓ)లు రోజుకు మూడు షిఫ్టుల్లో విధుల్లో ఉంటారు. మరో ఐదుగురు గార్డులు ఈటల ఇల్లు, కార్యాలయం వద్ద భద్రతా విధుల్లో ఉంటారు.

శ్రీహరికోట నుంచి చంద్రయాన్ -3 ప్రయోగంతో చంద్రుడి ఉపరితలంపై స్పేస్ క్రాఫ్ట్ ను దింపిన నాలుగో దేశంగా భారత్ నిలుస్తుంది: కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్

న్యూఢిల్లీ, జులై 10:ఈ వారం శ్రీహరికోట నుంచి ప్రయోగించనున్న చంద్రయాన్-3 చంద్రుడి ఉపరితలంపై స్పేస్ క్రాఫ్ట్ ను దింపిన నాలుగో దేశంగా భారత్ ను నిలుపుతుంది.

కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ సహాయ మంత్రి (స్వతంత్ర హోదా) పిఎంఓ, అణుశక్తి విభాగం, అంతరిక్ష, సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు , పెన్షన్ల శాఖ సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ ఒక వార్తా సంస్థకు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఈ విషయం చెప్పారు, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఇటీవలి యుఎస్ఎ పర్యటన గణనీయమైన అంతరిక్ష సంబంధిత ఒప్పందాలతో గుర్తించబడిందని, భారతదేశం కంటే చాలా కాలం ముందు తమ అంతరిక్ష ప్రయాణాన్ని ప్రారంభించిన దేశాలు నేడు భారతదేశం వైపు సమాన దృష్టితో చూస్తున్నాయనడానికి ఈ ఒప్పందాలు నిదర్శనమని ఆయన అన్నారు.

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వం లో మన అంతరిక్ష నైపుణ్యం ఇంత గణనీయంగా పెరిగిన తరువాత, భారతదేశం ఇకపై చంద్రుడిపైకి తన ప్రయాణంలో వెనుకబడి ఉండటానికి ఎంతమాత్రం వేచి ఉండదని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు.

చంద్రయాన్ -3 చంద్రయాన్ -2 కు ఫాలో-ఆన్ మిషన్ అని, చంద్రుడి ఉపరితలంపై లేదా చంద్రుడి ఉపరితలంపై సాఫ్ట్ ల్యాండింగ్ , రోవింగ్ లో భారతదేశ సామర్థ్యాన్ని ప్రదర్శించడమే దీని లక్ష్యమని డాక్టర్ జితేంద్ర సింగ్ చెప్పారు. చంద్రుడి కక్ష్యలోకి స్పేస్ క్రాఫ్ట్ ప్రవేశించడానికి అవసరమైన సంక్లిష్టమైన మిషన్ ప్రొఫైల్ ను చాలా ఖచ్చితంగా అమలు చేశామని ఆయన చెప్పారు.

చంద్రుడి ఉపరితలంపై చంద్రయాన్-3 విజయవంతంగా ల్యాండ్ అయిన తర్వాత ఆరు చక్రాలున్న రోవర్ బయటకు వచ్చి చంద్రుడిపై 14 రోజుల పాటు పని చేస్తుందని, రోవర్ లోని పలు కెమెరాల సాయంతో చిత్రాలను అందుకోవచ్చని ఆయన తెలిపారు.

అంతరిక్ష కార్మికులకు అనుకూలమైన వాతావరణాన్ని కల్పించిన, పబ్లిక్ ప్రైవేట్ భాగస్వామ్యం (పిపిపి) కోసం అంతరిక్ష రంగాన్ని అన్ లాక్ చేయడం వంటి మార్గదర్శక నిర్ణయాలు తీసుకున్న ఘనత ప్రధాని నరేంద్ర మోదీదే అని డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు. ప్రస్తుత వృద్ధి గమనం ఆధారంగా, రాబోయే సంవత్సరాల్లో భారతదేశ అంతరిక్ష రంగం 1 ట్రిలియన్ అమెరికన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారుతుందని ఆయన అన్నారు.

చంద్రయాన్ -3 మిషన్ ప్రాథమిక లక్ష్యాల ను మరింతగా వివరిస్తూ, అవి మూడు రకాలు- ఎ) చంద్రుడి ఉపరితలంపై సురక్షితమైన , సాఫ్ట్ ల్యాండింగ్ ను ప్రదర్శించడం బి) చంద్రుడిపై రోవర్ రోవింగ్ ను ప్రదర్శించడం సి) అంతర్గత శాస్త్రీయ ప్రయోగాలు నిర్వహించడం- అని డాక్టర్ జితేంద్ర సింగ్ తెలిపారు.

చంద్రయాన్ శ్రేణిలో మొదటిది చంద్రయాన్ -1, చంద్రుడి ఉపరితలంపై నీటి ఉనికిని కనుగొన్న ఘనతను కలిగి ఉందని, ఇది ప్రపంచానికి కొత్త ఆవిష్కరణ అని, యుఎస్ఎ కు చెందిన నాసా (నేషనల్ ఏరోనాటిక్స్ అండ్ స్పేస్ అడ్మినిస్ట్రేషన్) వంటి అత్యంత ప్రముఖ అంతరిక్ష సంస్థలు కూడా ఈ ఆవిష్కరణకు ఆకర్షితులై తమ తదుపరి ప్రయోగాలకు ఇన్ పుట్ లను ఉపయోగించుకున్నాయని మంత్రి గుర్తు చేశారు. చంద్రయాన్-3 తదుపరి స్థాయిలో పనిచేస్తుందని చెప్పారు. ఇస్రో అభివృద్ధి చేసిన లాంచ్ వెహికల్ మార్క్-3ని ఈ వ్యోమనౌక తన ప్రయోగానికి ఉపయోగించనుంది.

సెప్టెంబర్ 6, 2019 న చంద్రయాన్ -2 ప్రయోగం ప్రారంభమైన 13 నిమిషాల తర్వాత జరిగిన పొరపాటు కారణంగా ఆ మిషన్ ఆశించిన ఫలితాలను ఇవ్వలేక పోవడంతో ఇప్పుడు చంద్రయాన్ -3 ప్రయోగంపై దేశవ్యాప్తంగా విపరీతమైన ఉత్సాహం నెలకొందని, డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు. చంద్రయాన్ -2 కు కొనసాగింపుగా ప్రయోగిస్తున్న చంద్రయాన్ -3 ల్యాండర్ దృఢత్వాన్ని పెంచడానికి కొన్ని మార్పులకు లోనైనట్లు మంత్రి తెలిపారు. ఈ మార్పులన్నీ సమగ్ర క్షేత్రస్థాయి పరీక్షలు, టెస్ట్ బెడ్ ద్వారా సిమ్యులేషన్లకు లోబడి ఉన్నాయని చెప్పారు.

చంద్రయాన్-3 లోని ల్యాండర్, రోవర్ మాడ్యూల్ కూడా పే లోడ్ లతో కలిపి చేయబడిందని, ఇది చంద్రుడి నేల శిలల వివిధ లక్షణాలపై దాని రసాయన, మూలక కూర్పుతో సహా శాస్త్రీయ సమాజానికి డేటాను అందిస్తుందని డాక్టర్ జితేంద్ర సింగ్ చెప్పారు.

ప్రజావాణి దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించండి: జిల్లా అదనపు కలెక్టర్లు

రాజన్న సిరిసిల్ల, జులై 10:(నేటినిజం ప్రతినిధి): ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్లు బి. సత్య ప్రసాద్, ఎన్. ఖిమ్యా నాయక్ లు సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భూమి సమస్యలపై 14,మున్సిపల్ నీ8, ఇతర శాఖలు కలిపి మొత్తం 60 దరఖాస్తులను జిల్లా అదనపు కలెక్టర్ లు ప్రజల నుంచి స్వీకరించారు. అర్జీలను సంబంధిత శాఖ అధికారులకు సిఫారసు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లు మాట్లాడుతూ జిల్లా కేంద్రంతో పాటు వివిధ ప్రాంతాల నుంచి వ్యయ ప్రయాసలకోర్చి వస్తున్న ప్రజల సమస్యలను సత్వరం పరిష్కరించేం దుకు అధికారులు కృషి చేయాలన్నారు. ఫిర్యాదులను శాఖల వారీగా స్వీక రించి వాటి పరిష్కారానికి ప్రాధాన్యవి ఇవ్వాలన్నారు. ప్రజావా ణిలో వస్తున్న ఫిర్యాదులను పెండిం గ్‌లో ఉంచకుం డా వెంటనే పరిష్కరిం చాలని, తిరస్కరించిన పక్షంలో అందుకు గల కారణాలను అర్జీదారుడికి తెలియజేస్తూ లిఖిత పూర్వక వివరణ అందజే యాల న్నారు. కార్యక్రమంలో ఇంచార్జి డీ ఆర్వో శ్రీనివాస్, వేములవాడ ఆర్డీఓ పవన్ కుమార్ , జిల్లా అధికారులు, కలెక్టరేట్ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

అక్రమంగా మట్టిని తరలిస్తే ఉపేక్షించేది లేదు

-మైనింగ్ ఏడీ సైదులు

-టిప్పర్ సీజ్ చేసిన మైనింగ్ ఎడి

రాజన్న సిరిసిల్ల, జులై 10:(నేటినిజం ప్రతినిధి): అక్రమంగా మట్టి తరలిస్తున్న టిప్పర్ ను జిల్లా మైనింగ్ ఎడి సైదులు సోమవారం సీజ్ చేశారు. ఈ సందర్భంగా సోమవారం అగ్రహారం గుట్ట ప్రాంతం నుండి అక్రమంగా

టిప్పర్ నంబర్ ఎం జీజే 06జిజి 7332 గల వాహనంలో మట్టి తరలిస్తున్నారన్న సమాచారం మేరకు టిప్పర్ ను పట్టుకొని వేములవాడ బస్ డిపో కు తరలించారు.

జిల్లాలో అక్రమంగా మట్టి తరలిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని, బాధ్యులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని మైనింగ్ ఏడీ సైదులు స్పష్టం చేశారు.

ముంపు గ్రామాల సమస్యలను పరిష్కారానికి కట్టుబడి ఉన్నాం

-శాసనసభ్యులు చెన్నమనేని రమేష్ బాబు

రాజన్న సిరిసిల్ల, జులై 10:(నేటినిజం ప్రతినిధి): మంపు గ్రామాల సమస్యలన పరిష్కారానికి కట్టుబడి ఉన్నామని శాసనసభ్యులు చెన్నమనేని రమేష్ బాబు అన్నారు. ఆదివారం హైదరాబాద్ లోని సచివాలయంలో ముంపు గ్రామాల సమస్యలపై పరిష్కార ఆవశ్యకత, వాటి పరిష్కారానికి అవసరమైన రు. 42 కోట్ల నిధుల విడుదలపై రాష్ట్ర ప్రణాళికా సంఘ ఉపాధ్యక్షులు బి వినోద్ కుమార్, నీటి పారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రజత్ కుమార్, ముంపు గ్రామాల ప్రజా ప్రతినిధులతో ఎమ్మెల్యే రమేష్ బాబు సుదీర్ఘంగా చర్చించారు. సమస్యల ప్రాధాన్యతలను గుర్తించి వెను వెంటనే వాటి ఆమోదాలకు సంబంధిత నిధుల విడుదలపై నిర్దిష్టమైన ప్రణాళికను రూపొందించారు. వీటితో పాటు ఎల్లంపల్లి ప్రాజెక్ట్ రు. 42 కోట్ల బకాయిల విడుదల, మరో 43 కోట్ల మిగుల పనులపై చర్చించి, వీటికి సంబంధిత పరిపాలన, ఆర్థిక ఆమోదాలు గుర్తించి వెంటనే తగు చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసిన ప్రణాళికా సంఘ ఉపాధ్యక్షులు బి వినోద్ కుమార్ కి శాసనసభ్యులు చెన్నమనేని రమేష్, జెడ్పీటీసీ మ్యాకల రవి, సెస్ డైరక్టర్ చరణ్ రావు, వైస్ ఎంపీపీ ఆర్సీ రావు, పార్టీ సీనియర్ నాయకులు బూర బాబు, ఎర్రం రవీందర్, అనుపరం సర్పంచ్ వెంకట రమణ రావులకు ధన్యవాదాలు తెలిపారు.

చిన్న పొదుపు పథకాలు లేదా ఫండ్‌ల మధ్య ఎంచుకోవడానికి సీనియర్ సిటిజన్లు గుర్తుంచుకోవలసిన అంశాలు

- పైసాబజార్ సహ వ్యవస్థాపకుడు సీఈఓ నవీన్ కుక్రేజా

హైదరాబాద్, జులై 10:అన్ని చిన్న పొదుపు పథకాలలో, సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీమ్సినియర్ సిటిజన్లకు అత్యధిక వడ్డీ రేట్లను అందిస్తుంది. ఈ పథకం వార్షికంగా 8.2% వడ్డీ ని 5 సంవత్సరాల కోసం అందిస్తుంది. ఇది ప్రభుత్వ రంగ బ్యాంకులు మరియు పెద్ద ప్రైవేట్ రంగ బ్యాంకుల 5 సంవత్సరాల సీనియర్ సిటిజన్ ఎఫ్‌డి రేట్లను 100 బిపిఎస్ కంటే ఎక్కువగా అధిగమించింది. సూర్యోదయ్ బ్యాంక్, యూనిటీ బ్యాంక్, డీసీబీ బ్యాంక్ మరియు ఫిన్‌కేర్ బ్యాంక్ వంటి కొన్ని చిన్న ఫైనాన్స్ బ్యాంకులు మాత్రమే సీనియర్ సిటిజన్‌లకు ఎస్ సిఎస్ఎస్ రేట్ల కంటే ఎక్కువ ఎఫ్‌డి వడ్డీ రేట్లను అందిస్తాయి. అంతేకాకుండా, ఎస్సిఎస్ఎస్లో పెట్టుబడులు సెక్షన్ 80సి కింద పన్ను మినహాయింపుకు అర్హత పొందు తాయి. బ్యాంక్ ఎఫ్‌డిల విషయంలో, సీనియర్ సిటిజన్ ఎఫ్‌డి రేట్లకు అందుబాటులో ఉన్న అధిక వడ్డీ రేట్లను పొందేందుకు బ్యాంకులు 60 ఏళ్లను కటాఫ్ వయస్సుగా నిర్ణయించాయి, కొన్ని బ్యాంకులు సూపర్ సీనియర్ సిటిజన్‌లకు, అంటే 80 ఏళ్లు మరియు అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్నవారికి అదనపు వడ్డీ రేట్లను అందిస్తాయి. 60 ఏళ్లు పైబడిన వ్యక్తులు ఎస్ సిఎస్ఎస్ తెరవవచ్చు, రిటైర్డ్ సివిల్ ఉద్యోగులు వారి పదవీ విరమణ ప్రయోజ నాలను పొందిన 1 నెలలోపు వారి ఎస్ సిఎస్ఎస్ ఖాతాను తెరిచినట్లయితే వారికి కనీస వయస్సు ప్రమాణాలలో 5 సంవత్సరాల రాయితీ అందించబడు తుంది. అందువలన, ఎస్ సిఎస్ఎస్చాలా మంది రిటైర్డ్ వ్యక్తులు వారి రిటైర్మెంట్ ప్రయోజనాల నుండి అధిక రాబడిని సంపాదించడానికి ఒక ఎంపికను

paisabazaar.com

అనుమ తిస్తుంది. బ్యాంక్ ఎఫ్‌డిల కంటే ఎస్ సిఎస్ఎస్ వెనుకబడి ఉన్న ఏకైక ప్రధాన లక్షణం మొత్తం పెట్టుబడిపై పరిమితి. ఒక వ్యక్తి బహుళ ఎస్ సిఎస్ఎస్ ఖాతాలను తెరవగలిగినప్పటికీ, ఎస్ సిఎస్ఎస్లో అతని మొత్తం పెట్టుబడి రూ. 30 లక్షలు మించకూడదు. బ్యాంక్ ఎఫ్‌డిల విషయంలో, డిపాజిటర్లకు మొత్తం ఎఫ్‌డి ఎక్స్‌పోజర్‌పై పరిమితులు లేవు. అందువల్ల, ప్రస్తుత పరిస్థితులలో, సీనియర్ సిటిజన్లు 5 సంవత్సరాల పెట్టుబడి హోరిజోన్ కలిగి, త్రైమాసిక వ్యవధిలో సాధారణ ఆదాయాన్ని కోరుకునే మరియు/లేదా సెక్షన్ 80అ కింద పన్ను ఆదా చేయాలనుకునే వారి అధిక వడ్డీ రేట్ల కారణంగా బ్యాంక్ ఎఫ్‌డిల కంటే ఎస్ సిఎస్ఎస్ మరింత ఆకర్షణీయంగా ఉంటుంది.

పవన్ కల్యాణ్‌కు ఏపీ మహిళా కమిషన్ నోటీసులు

గుంటూరు జూలై 10 (ఎక్స్ ప్రెస్ న్యూస్):: జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కు ఏపీ మహిళా కమిషన్ నోటీసులిచ్చింది. రాష్ట్రంలో మహిళలు అదృష్యానికి వలంటీర్లే కారణం ఆరోపించిన నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకుంది. అయితే పవన్ చేసిన వ్యాఖ్యలకు సంబంధించి ఆధారాలు సమర్పించాలని నోటీసుల్లో మహిళా కమిషన్ పేర్కొంది. అలాగే పవన్ వ్యాఖ్యలు ఒంటరి మహిళల గౌరవానికి భంగం కలిగించేలా ఉన్నాయని, 10 రోజుల్లోగా ఆధారాలు సమర్పించాలని మహిళా కమిషన్ చైర్మన్ వాసిరెడ్డి పద్మ పవన్‌ను కోరారు.

పవన్‌పై ఫిర్యాదు

పవన్ వ్యాఖ్యలపై వలంటీర్లు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. అనంతపురం జిల్లా ఉరవకొండ పోలీస్ స్టేషన్ లో పవన్‌పై వలంటీర్లు ఫిర్యాదు చేశారు. వలంటీర్లపై చేసిన అనుచిత వ్యాఖ్యలపై క్షమాపణ చెప్పాలని డిమాండ్ వారు చేశారు. పవన్‌పై చర్యలు తీసుకోవాలంటూ కోరారు. వారాహి యాత్రలో పవన్ వలంటీర్లపై నిందలు వేయడం.. అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని వాలంటీర్లు వ్యాఖ్యానించారు. వలంటీర్లకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. వలంటీర్లు ఏం చేస్తున్నారో.. పవన్‌కల్యాణ్ చూశారా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్యాకేజీ స్టార్ పవన్ కల్యాణ్ డౌన్ డౌన్ అంటూ వలంటీర్లు నినాదాలు చేశారు.

ఏలూరు సభలో వలంటీర్లపై పవన్ వ్యాఖ్యలు

'ఏపీలో కనపడకుండా పోయిన 29 వేల మందికిపైగా మహిళల గురించి కేంద్ర నిఘా వర్గం ఏం చెప్పిందో తెలుసా? రాష్ట్రంలో మిస్ అయిన ఆడవాళ్ల వెనుక వలంటీర్లు ఉన్నారని..! ఒంటరిగా, భర్త లేని, బాధల్లో ఉన్న మహిళలను వెతికి పట్టుకోవడం, ట్రావ్ చేయడం, బయటకు తీసుకెళ్లడం, మాయం చేయడం ఇదే వలంటీర్ల పని' అని జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ ఆరోపించారు. ఈ హ్యూమన్ ట్రాఫికింగ్ వెనుక వైసీపీకి చెందిన పెద్ద పెద్ద నాయకులు ఉన్నారని తెలిపారు. ఈ విషయాన్ని కేంద్ర నిఘా వర్గం తనకు చెప్పి, ప్రజలకు తెలియజేయమందని చెప్పారు.

ఈ.వి.ఎం గౌడౌన్ పనులను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్

ఖమ్మం, జులై 10: (నేటినిజం ప్రతినిధి): ఐడిఓసి ప్రాంగణంలో నిర్మితమవుతున్న ఈ.వి.ఎం గౌడౌన్ పనులను జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ సోమవారం తణిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆర్‌అండ్‌బి శాఖ అధికారులు, గుత్తేదారులకు పలు సూచనలు చేశారు. నూతన ఇవిఎం గౌడౌన్ పనులు సాధారణ ఎన్నికల నోటిఫికేషన్ కు ముందే పూర్తయ్యేల కార్యాచరణ చేయాలన్నారు. లేబర్ ఎక్కువ మందిని వినియోగించి, పనులు వేగవంతం చేయాలని ఆయన అన్నారు.

వచ్చే వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని అప్రోచ్ రహదారి, పనులకు ఆటంకాలు కలగకుండా ముందస్తు పనులు పూర్తి చేయాలన్నారు. అనంతరం ఐడిఓసి వెనుక ప్రాంతంలో నిర్మిస్తున్న సోలార్ షెడ్ నిర్మాణ పనులను పరిశీలించి పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని కలెక్టర్ అధికారులకును ఆదేశించారు. కలెక్టర్ వెంట నగరపాలక సంస్థ కమిషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణ అసిస్టెంట్ కలెక్టర్ రాధిక గుప్తా, డి.ఆర్.డి.ఓ విద్యాచందన, రోడ్లు, భవనాలశాఖ ఇఇ శ్యామ్ ప్రసాద్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ రాంబాబు, అధికారులు తదితరులు ఉన్నారు.

లేక్ పోలీస్ హోంగార్డుకు నగదు రివార్డు అందజేసిన పోలీస్ కమిషనర్

కరీంనగర్, జులై 10: (నేటినిజం ప్రతినిధి): దిగువ మానేరు జలాశయం (ఎల్ ఎం డి) లో ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఓ వివాహిత (28) ఆమెకు చెందిన ముగ్గురు మైనర్ పిల్లలను రక్షించిన లేక పోలీస్ హోంగార్డ్ ఆంజనేయులుకు సోమవారం నాడు కరీంనగర్ పోలీస్ కమిషనర్ ఎల్ సుబ్బరాయుడు నగదు రివార్డును అందజేశారు. ఈనెల 4న మానేరు డ్యాం వద్ద నీటిలోకి దూకి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించిన వివాహిత ముగ్గ పిల్లలను ఆర్ఎస్ఐ సురేష్ సహకారంతో హోంగార్డ్ ఆంజనేయులు రక్షించిన విజయం విషయం విధితమే. లేక్ పోలీసులు అనునిత్యం అప్రమత్తంగా ఉంటూ ఏలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని పోలీస్ కమిషనర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఐ సురేష్ తదితరులు పాల్గొన్నారు

ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు వెంటనే కల్పించాలి

-టీఎన్ఎస్ఎఫ్ నాయకులు మోతె రాజిరెడ్డి

రాజన్న సిరిసిల్ల, జులై 10:(నేటినిజం ప్రతినిధి): ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు వెంటనే కల్పించాలని టీఎన్ఎస్ఎఫ్ నాయకులు మోతె రాజిరెడ్డి సిరిసిల్ల కలెక్టరేట్ సముదాయంలో డీఈవో రమేష్ కి సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మోతె రాజిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మౌలిక వసతులు లేకుండా పోయాయన్నారు. బంగారు తెలంగాణ పేరుతో విద్యార్థుల బలిదానలతోపైన ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రం భ్రమల తెలంగాణ రాష్ట్రంగా మారిందన్నారు.

ప్రైవేటు పాఠశాలల్లో ఫీజుల నియంత్రణ చట్ట తీసుకురావాలని, రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు ప్రారంభమై దాదాపు నెల రోజులు కావస్తున్న ఇప్పటివరకు పాఠ్యపుస్తకాలు అందడం లేదన్నారు. పుస్తకాలు రాక ఆవేదన చెందుతున్నారన్నారు. విద్యార్థులకు సరిపడు ఉపాధ్యాయులు లేక బోధన నెమ్మదిగా సాగుతుందని, ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు లేకపోవడంతో విద్యార్థులను చేర్పించేందుకు తల్లిదండ్రులు భయపడుతున్నారన్నారు. ప్రభుత్వం కానీ, ప్రజా ప్రతినిధులు గాని ప్రభుత్వ పాఠశాల విద్య పట్ల భరోసా కల్పించలేకపోయారని అన్నారు. పాఠశాలలు అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయని, కొన్ని జిల్లాలోని పాఠశాలల్లో వర్షానికి నీరు కారుతూ ఉండడంతో విద్యార్థులు వరండాల్లో చదువుకోవాల్సిన దుస్థితి నెలకొందన్నారు. అంతే కాకుండా తాగడానికి శుద్ధిన మంచినీరు లేదని, పాఠశాలలో సిబ్బంది కొరత, సరిపడ తరగతి గదులు లేవని, ఉన్న గదులు కొన్ని శిథిలావస్థలో ఉన్నాయన్నారు. బాలబాలికలకు సరైనా వసతిగల మరుగుదొడ్లు లేక ఇబ్బంది పడాల్సిన దుస్థితి ఉందన్నారు. ఇలాంటి ఇంకా ఎన్నో సమస్యల వల్ల పాఠశాలలో విద్యార్థులను చేర్పించడానికి తల్లిదండ్రులు ఆసక్తి చూపడం లేదన్నారు. గత సంవత్సరం కాలంగా మన ఊరు మన బడి అంటూ విద్యాలయాలను అంగట్లో గొంగడిగా ప్రజాప్రతినిధులు చేస్తున్నారని ఆరోపించారు. గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో తరగతి గదులు లేకపోవటం, త్రాగు నీరు, మరుగుదొడ్లు, చుట్టూ ప్రహరీ గోడలు లేకపోవటం వలన విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. శిథిలా వ్యవస్థలో తరగతి గదులు ఉన్నాయని, విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని, రాష్ట్ర ప్రభుత్వం "మన ఊరు-మన బడి" కార్యక్రమానికి సముచిత నిధులు కేటాయించి ప్రభుత్వ విద్యా వ్యవస్థను కాపాడాలని కోరారు. లేని పక్షంలో విద్యార్థులను వారి తల్లిదండ్రులను కలుపుకొని ఉద్యమం ఉద్రిత్తం చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వం ప్రకటించిన "మన ఊరు మన బడి" కార్యక్రమానికి సముచిత నిధులు కేటాయించి మౌలిక సదుపాయాలు కల్పించాలనని అన్నారు. పాఠశాల విద్యాలో ఖాళీగా ఉన్న టీచింగ్, యంఇవో, డిఇవో పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన భోజనం అందించాలన్నారు. సర్కారు బడులను సత్వరమే పుస్తకాలు, దుస్తులు అందించాలన్నారు.

ప్రైవేటు పాఠశాలల్లో ఫీజుల నియంత్రణ చట్ట తీసుకురా వాలన్నారు. పుస్తకాలు, యూనిఫామ్స్ సకాలంలో పంపిణీ చేయాలనిపేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ నాయకులు శ్యాగ ప్రశాంత్ పాల్గొన్నారు.

గల్ఫ్ మృతుడి కుటుంబానికి బీఆరెస్ నేత గోలి మోహన్ భరోసా

రాజన్న సిరిసిల్ల, జులై 10:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ నియోజకవర్గం చందుర్తి మండలం కట్ట లింగంపేట గ్రామంలో ఇటీవల దుబాయ్ లో మరణించిన సేవల ఆది మల్లయ్య కుటుంబాన్ని బిఆర్ఎస్ సీనియర్ డాక్టర్ గోలి మోహన్ సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆది మల్లయ్య మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మల్లయ్య పిల్లల భవిష్యత్తుకు సహకారం అందిస్తాననిభరోసా ఇచ్చారు. అనంతరం మృతుడి పిల్లల భవిష్యత్తుకు భరోసా ఇచ్చిన గోలి మోహన్ కు లింగంపేట గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ప్రజలతో మమేకమై మధ్యతరగతి వాళ్ళ బాధలు వింటూ వారి సమస్యలకు పరిష్కారాలు చెబుతున్నందుకు సంతోషంగా ఉందని, యువతకు మంచి మార్గ దర్శకునిగా ఉండడం అభినందనీయమని, ఇలాంటి నాయకుడు నియోజకవర్గంలో ఉండడం మాకు గర్వకారణం అన్నారు. రాబోయే రోజుల్లో గోలి మోహన్ కు మద్దతుగా నిలుస్తామని అన్నారు. అనంతరం డాక్టర్ గోలి మోహన్ మాట్లాడుతూ వేములవాడ నియోజకవర్గంలో 90 శాతం మంది రైతులు గల్ఫ్ దేశాలకు వెళ్లి చాలా బాధలు పడుతూ వాళ్ళ పిల్లల భవిష్యత్తు కోసం జీవితాలను త్యాగం చేసి చివరికి శవాలుగా ఇంటికి వస్తుండడం బాధాకరమన్నారు. ఇలాంటి పరిణామాలు జరిగినప్పుడల్లా ఎంతో బాధగా ఉంటుందని అన్నారు. రాబోయే రోజుల్లో నియోజకవర్గంలోని ఒక నూతన ప్రణాళికతో ముందుకువచ్చి, గల్ఫ్ సమస్యల పరిష్కారంకు కృషి చేస్తానని అన్నారు. ఆది మల్లయ్య కూతురు అంజలి ఇంజనీరింగ్ చదువుకోవడానికి తోడ్పాటు అందిస్తానని, వారి పిల్లల భవిష్యత్తుకై ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. భార్యకు ఏదైనా ఉపాధి వరకు మార్గం చూపుతానని, గ్రామంలోని అన్ని వర్గాల ప్రజలు ఆది మల్లయ్య కుటుంబానికి అండగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, యువకులు పాల్గొన్నారు.

ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల అవగాహన కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ శరత్ కుమార్

సంగారెడ్డి, జులై 10(న్యూస్ సంగారెడ్డి) సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల అవగాహన కేంద్రాన్ని కలెక్టర్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఓటింగ్ యంత్రాలపై ఓటర్లకు అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో జిల్లాలోని అన్ని నియోజక వర్గాలలో ఆర్డిఓ లేదా తహసిల్దార్ కార్యాలయంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల అవగాహన కేంద్రాలను ఏర్పాటు చేసి అవగాహన కల్పించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.

జిల్లాలోని ఐదు నియోజకవర్గాలలోని అన్ని గ్రామాలలో మొబైల్ వ్యాన్ ల ద్వారా ఓటర్లకు అవగాహన కల్పించేందుకు ప్రతి నియోజకవర్గానికి ఈవీఎం, వివీ ప్యాట్ తో కూడిన ఒక మొబైల్ వాహనాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇట్టి మొబైల్ వాహనానికి ఒక అధికారిని కూడా ఏర్పాటు చేశామన్నారు. ఒక్కో మొబైల్ వ్యాన్ ద్వారా రోజు రెండు గ్రామాల చొప్పున ఓటర్లకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు.

ఏ విధంగా ఓటు వేయాలి, వేసిన ఓటును ఏ విధంగా చూసుకోవచ్చు అన్న అంశంపై మాక్ పోలింగ్ నిర్వహించి ఓటర్లకు అవగాహన కల్పించనున్నట్లు ఆయన తెలిపారు. ఓటర్లు ఇట్టి అవగాహన కేంద్రాలను, మొబైల్ ఈవీఎం వాహనాలను వినియోగించుకుని అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వీరారెడ్డి,డి ఆర్ ఓ నగేష్, ఏ ఓ మహిపాల్ రెడ్డి, జిల్లా అధికారులు, ఎన్నికల విభాగపు అధికారులు,వివిధ పొలిటికల్ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

ఓటింగ్‌పై విస్తృత ప్రచారం చేయాలి-జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్

కరీంనగర్, జులై 10: (నేటినిజం ప్రతినిధి): రానున్న అసెంబ్లి ఎన్నికల దృశ్యా ఓటింగ్ పై ప్రజలకు అవగాహనను కల్పించే దిశగా జిల్లాలో విస్తృత ప్రచార కార్యక్రమాలను నిర్వహించడానికి జిల్లా అధికారులు సిద్దం కావాలని జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్ అన్నారు. సోమవారం వివిద రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి జిల్లా కేంద్రంలోని ఈవియం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ సందర్శించారు.

ఈ సదర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రానున్న అసెంబ్లి ఎన్నికలను సజావుగా నిర్వహించే క్రమంలో జిల్లాలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జూన్ 22 నుండి జూలై 4వ తేది వరకు 12రోజుల పాటు జిల్లాలోని 2873 బ్యాలెట్ యూనిట్ లు, 2227 కంట్రోల్ యూనిట్లకు మరియు 2191 వివి పాట్ లకు ఎఫ్ఎల్సి నిర్వహించడం జరిగిందన్నారు. ఇందులో 2807 బియులు, 2222 సియు లు, 2187 వివి పాట్ లు సక్రమంగా ఉండగా మిగిలిన 66 బియులు, 5 సియు లు, 4 వివిపాట్ లు రిజెక్ట్ అవడంతో వాటిని ఎఫ్.ఎల్.సి. అనంతరం గోడౌన్ లోని ప్రత్యేక గదిలో భద్రపరిచి గదిని సీల్ చేయడం జరిగిందని తెలిపారు.

సోమవారం నాడు రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో గదిని తెరిచి, రిజెక్ట్ అయిన వాటిని ఈసిఐఎల్, హైదరాబాద్ కు తరలించడం జరిగిందని అయన తెలిపారు. జిల్లాలోప్రశాంతవాతావరణంలో ఎన్నికల నిర్వహణ, ఓటింగ్ పై ప్రజల్లో అవగాహన కల్పించే దిశగా జిల్లాలోని కరీంనగర్, మానకొండూర్, చొప్పదండి, హుజురాబాద్ నియోజక వర్గాలలోని రిటర్నింగ్ అధికారులతో పాటు కలెక్టర్ కార్యాలయంలో మరియు మొబైల్ వాహనాల ద్వారా ఈవియం ప్రదర్శన కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు.

తద్వారా జిల్లాలో ప్రజలకు ఓటింగ్ పై పూర్తి అవగాహనను కల్పించడంతో పాటు ఈసారి జరిగనున్న ఎన్నికలలో ఓటింగ్ పర్సంటేజిని పెంచేలా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ జి.వి. శ్యాంప్రసాద్ లాల్, కరీంనగర్ ఆర్డిఓ ఆనంద్ కుమార్, బిఎస్పి పార్టీ ప్రతినిధి గోలి అనీల్ కుమార్, సిపిఐ(యం) పార్టీ ప్రతినిధి యం. వాసుదేవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి మోహనచారి, బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధి ఎస్. శ్రీనివాస్, టిడిపి పార్టీ ప్రతినిది వినిత్ లు, తహసీల్దార్లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

Printed, Published and own ed by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telang ana. Published at SRT-74, Jaw ahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas.
RNI No.52865/93. E-mail :netinijam93@gmail.com